నేటి నిజం

తెలుగు దినపత్రిక

E-mail : netinijam93@gmail.com

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

చురక

విమర్శలు వాస్తవాల
విలువలకు ప్రమాణం
అబద్ధాలు బూతులైతే
అవి నిత్యం అవమానం.

పెరగబోదు తిట్లతోనే
పున్నమోలె భుజకీర్తి
అరిపోవు ఇమేజంతా
అమాసోలె పరువు కీర్తి

-వేల్పుల నారాయణ
9440433475

ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం..

-హై టెన్షన్ విద్యుత్ వైర్లను తాకడంతో ఆర్టీసీ బస్సుదగ్ధం

-పూర్తిగా కాలి బూడిదైన బస్సు.. సుమారు ఐదు మంది మృతి

లక్నో మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):ఘాజీపూర్ జిల్లాలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు సుమారు 30 మంది ప్రయాణికులతో మహాహర్ పట్టణానికి వెళ్తోంది. మార్దా పట్టణ సమీపంలోకి రాగానే బస్సు హై టెన్షన్ విద్యుత్ వైర్లను తాకింది. దీంతో బస్సుకు ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. అవి కొద్దిసేపటికే బస్సుమొత్తం వ్యాపించాయి. ఈ ఘటనలో బస్సు పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ఘోర ప్రమాదంలో సుమారు ఐదు మంది ప్రాణాలు కోల్పోయారు. మిగతా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. మంటలు అదుపుచేసేందుకు తీవ్రంగా శ్రమించారు. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు మంటల్లో కాలిపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

హైదరాబాద్ మంగళవారం 12-3-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:175 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి నుంచి యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు

-శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న సీఎం,మంత్రులు

- స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం

యాదగిరిగుట్ట మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా గుట్టకు వచ్చిన ముఖ్యమంత్రికి ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల తొలిరోజున సతీ సమేతంగా యాదాద్రీశుడికి సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పూజల అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించారు. అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందచేశారు .సీఎంతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, వేమువీరేశం, కుంభం అనిల్ కుమార్ ఉన్నారు. యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి 11 రోజులపాటు జరుగనున్నాయి.

సశక్త నారీ - వికసిత్ భారత్ కార్యక్రమంలో పాలుపంచుకొన్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 11:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న న్యూ ఢిల్లీ లోని పూసా లో గల ఇండియన్ ఎగ్రీకల్చరల్ రిసర్చ్ ఇన్స్ టిట్యూట్ లో జరిగిన 'సశక్త నారీ - వికసిత్ భారత్' కార్యక్రమం లో పాలుపంచుకోవడం తో పాటు నమో డ్రోన్ దీదీ ల ఆధ్వర్యం లో జరిగిన వ్యవసాయ డ్రోన్ ప్రదర్శన ను వీక్షించారు. దేశ వ్యాప్తం గా పది వివిధ ప్రాంతాల కు చెందిన నమో డ్రోన్ దీదీ లు డ్రోన్ ప్రదర్శన లో పాలుపంచుకొన్నారు. ప్రధాన మంత్రి ఇదే కార్యక్రమం లో భాగం గా ఒక వేయి మంది నమో డ్రోన్ దీదీ లకు డ్రోన్ లను అందజేశారు. ప్రధాన మంత్రి ప్రతి ఒక్క జిల్లా లో బ్యాంకు లు ఏర్పాటు చేసినటువంటి బ్యాంక్ లింకేజీ కేంపుల మాధ్యం ద్వారా తగ్గించిన వడ్డీ రేటు తో కూడినటు వంటి సుమారు 8,000 కోట్ల రూపాయల విలువైన బ్యాంకు రుణాల ను కూడా స్వయం సహాయ సమూహాల (ఎస్‌హెచ్‌జి స్) కు పంపిణీ చేశారు. ఎస్‌హెచ్‌జి లకు రమారమి 2,000 కోట్ల రూపాయల విలువైన కేపిటలైజే శన్ సపోర్ట్ ఫండు ను కూడా ప్రధాన మంత్రి పంపిణీ చేశారు. లబ్ధిదారుల తో ప్రధాన మంత్రి సమావేశమై, వారి తో మాట్లాడారు.

ఈ సందర్భం లో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, డ్రోన్ దీదీ లు (డ్రోన్ సోదరీమణులు) మరియు లఖ్‌పతీ దీదీ లు (లక్షాధికారి సోదరీమణులు) సాఫల్యం తాలూకు నూతన అధ్యాయా ల ను లిఖిస్తూ ఉన్న కారణం గా ఈ రోజు న జరుగుతున్న కార్యక్ర మాన్ని చరిత్రాత్మకం అయినటువంటి సందర్భం గా చెప్పుకో వచ్చును అన్నారు. ఆ కోవ కు చెందిన సఫలీకృత మహిళా నవ పారిశ్రమికవేత్తల తో మాట్లాడడం దేశ భవిష్యత్తు పట్ల తనలో విశ్వాసాన్ని నింపుతోంది అని ఆయన తెలిపారు. మహిళా శక్తి యొక్క దృఢ సంకల్పాన్ని మరియు నిరంతర ప్రయాసల ను ఆయన ప్రశంసించారు. ఇది నాకు 3 కోట్ల లక్షాధికారి సోదరీమణుల ను తీర్చిదిద్దే యాత్ర ను మొదలుపెట్టే ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించింది అని ప్రధాన మంత్రి అన్నారు.

"అవకాశాల ను అందించడం మరియు మహిళా శక్తి యొక్క గౌరవానికి పూచీ పడడం ద్వారానే ఏ సమాజం అయినా పురోగమించ గలుగుతుంది" అని ప్రధాన మంత్రి అన్నారు. కాస్తంత సహాయాన్ని అందించినంత మాత్రాననే మహిళా శక్తి కి మరింత సమర్థన ను అందించవలసిన అవసరం తలెత్తదు మరి వారు ఇతరుల కు కూడాను ఆలంబన గా మారిపోతారు" అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. మహిళ ల కోసం టాయిలెట్ లు; సైనిటరి పేడ్ స్; అనారోగ్యాని కి గురి చేసే పొగ చూరిన వంట గదులు; రోజువారీ అసౌకర్యం బారి నుండి మహిళల ను కాపాడగల నల్లా నీరు; ప్రతి ఒక్క మహిళ కు జన్ ధన్ ఖాతా; మహిళ ల విషయం లో వారిని అవమానం పాలుజేసే టటువంటి భాష ను ప్రయోగించడాన్ని వ్యతిరేకించడం; అంతేకాకుండా మహిళా శక్తి పట్ల సముచితమైన నడవడిక ను ఏర్పరచుకొనేటట్లు గా శిక్షణ ను ఇవ్వవలసిన అవసరం వగైరా మహిళా సశక్తీకరణ కు సంబంధించిన అంశాల ను గురించి ఎర్ర కోట బురుజుల నుండి మాట్లాడిన తొలి ప్రధాన మంత్రి ని నేనే అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

"రోజువారీ జీవనం లో ఎదురు పడే అనుభవాల నుండి మోదీ యొక్క సంవేదనశీలత్వం మరియు మోదీ యొక్క పథకాలు రూపు రేఖలను దిద్దుకొన్నాయి" అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. జీవన యథార్థాల ను అనుభవం లోకి తెచ్చుకోవడం ఈ సంవేదనల కు మరియు పథకాల కు మూలాధారం గా మారాయి అని ఆయన అన్నారు. ఈ కారణం గా, ఈ పథకాలు దేశం లో మాతృమూర్తుల మరియు కుమార్తెల కు జీవన సౌలభ్యాన్ని ప్రసాదిస్తున్నాయి అని ఆయన అన్నారు.

మహిళా శక్తి విషయం లో మహిళ ల జీవనం లోని ప్రతి దశ కు సంబంధించిన సమస్యల కు పరిష్కారాన్ని చూపెట్టడం జరుగుత ోంది అని ప్రధాన మంత్రి చెప్తూ, ఆయా పథకాల ను గురించి వివరించారు. శిశువు పిండ రూపం లో ఉన్నప్పుడే ఆ శిశువు ను హత్య చేయడాన్ని నివారించడానికని బేటీ బచావో, బేటీ పఢావో; గర్భవతుల కు పౌష్టికాహారాన్ని అందజేయడం కోసం 6,000 రూపాయలు సాయం గా అందించడం; బాలికల కు చదువుకొనే కాలం లో తగిన ఆర్థిక వనరుల కు పూచీ పడడం కోసమని సుకన్య సమృద్ధి పథకం; నవ పారిశ్రమికత్వం రంగం లో సొంత కాళ్ళ మీద నిలబడగలిగే విధం గా సాయాన్ని అందించడాని కి గాను ముద్ర యోజన; మాతృత్వ సెలవు పరిధి ని పెంచడం; వైద్య చికిత్స ను ఉచితం గా అందించడం; తక్కువ ఖర్చు లో మందుల లభ్యత కు పూచీ పడడం మరియు పిఎమ్ ఆవాస్ గృహాల ను మహిళల పేరిట నమోదు చేసి వారి యాజమాన్యాన్ని పెంచడం.. వంటి కార్యాలు పాత మనస్తత్వం లో మార్పు ను తీసుకు వచ్చాయి అని ఆయన వివరించారు. వ్యవసాయం లో డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం ప్రసరిస్తున్నటువంటి పరివర్తనాత్మకమైన ప్రభావం విషయం లో దేశం లోని మహిళలే దీనికి సంబంధించిన సారథ్యాన్ని వహిస్తున్నారు అని కూడా ఆయన అన్నారు. ఒక డ్రోన్ సోదరీమణి తో జరిపిన సంభాషణ ను గురించి ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వస్తూ, డ్రోన్ దీదీ యొక్క ఆదాయం, నైపుణ్యం మరియు గుర్తింపు ల పరం గా చూసినప్పుడు వారి లో సశక్తీకరణ తాలూకు భావన ఎలా నెలకొంటున్నదీ వివరం గా ఆయన తెలియ జేశారు. "దేశం లో సాంకేతిక విజ్ఞానానికి సంబంధించినటువంటి క్రాంతి కి మహిళా శక్తి నాయకత్వం వహించ గలదు అని నేను పూర్తి గా నమ్ముతున్నాను" అని ప్రధాన మంత్రి అన్నారు. అన్ని రంగాల లో మహిళలు ముందడుగు వేస్తున్నారు అని ఆయన తెలిపారు. పాల ను మరియు కాయగూరల ను బజారు వరకు తరలించడం, మందుల పంపిణీ వంటి రంగాల లో డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం విస్తరించిన విషయాన్ని ప్రధాన మంత్రి విస్తృతం గా చర్చించారు. వీటి వల్ల డ్రోన్ సోదరీమణుల కు క్రొత్త దారులు తెరచుకొంటాయి అని ఆయన అన్నారు.

"గత పదేళ్ళ లో భారతదేశం లో స్వయం సహాయ సమూహాల విస్తరణ ప్రశంసాయోగ్యమైంది గా ఉంది. ఈ సమూహాలు దేశం లో మహిళల సశక్తీకరణ గాథ ను తిరిగి వ్రాశాయి" అని ఆయన అన్నారు. స్వయం సహాయ సమూహాల లో సభ్యత్వం కలిగి ఉన్న మహిళ లు పోషిస్తున్న టువంటి కీలక పాత్ర ను ప్రధాన మంత్రి గుర్తిస్తూ, ఈ విషయం లో వారికి కృతజ్ఞత ను వ్యక్తం చేశారు. " ఈ రోజు న స్వయం సహాయ సమూహాల లోని ప్రతి ఒక్క సోదరి కి నేను నా హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలియ జేస్తున్నాను. వారి యొక్క కఠోర శ్రమ ఈ సమూహాల ను దేశ నిర్మాణం లో అగ్రగామి గా నిలబెట్టాపాయి" అని ప్రధాన మంత్రి అన్నారు. స్వయం సహాయ సమూహాల లో మహిళల భాగస్వామ్యం ప్రభావ వంతం అయినటువంటి వృద్ధి చోటు చేసుకొంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, "ప్రస్తుతం స్వయం సహాయ సమూహాల లో చేరిన మహిళ ల సంఖ్య 10 కోట్ల కు మించిపో యింది" అని ఆయన అన్నారు. స్వయం సహాయ సమూహాల కు సమర్థన ను అందించడం లో ప్రభుత్వం యొక్క ప్రయాసల ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటిస్తూ, "గత పది సంవత్సరాల లో, మా ప్రభుత్వం స్వయం సహాయ సమూహాల ను విస్తరించడం ఒక్కటే కాకుండా ఆ సమూహాల లో 98 శాతం సమూహాలు బ్యాంకు ఖాతాల ను ప్రారంభించేందుకు మార్గాన్ని సుగమం చేసింది" అని ఆయన తెలిపారు. ఆ విధమైన సమూహాల కు అందిస్తున్న సహాయాన్ని 20 లక్షల రూపాయల కు పెంచడం జరిగింది; అంతేకాదు, ఆయా సమూహాల యొక్క ఖాతాల లో 8 లక్షల కోట్ల రూపాయ ల కు పైగా జమ చేయడం జరిగింది అని ఆయన వివరించారు. ఆధునిక మౌలిక సదుపాయాల ను అందిపుచ్చు కోవడం తో ఈ స్వయం సహాయ సమూహాల యొక్క ఆదాయం మూడు రెట్లు వృద్ధి చెందింది అని ప్రధాన మంత్రి అన్నారు.

ఆర్థిక సశక్తీకరణ కు అదనం గా, స్వయం సహాయ సమూహాలు సమాజం పైన ప్రసరిస్తున్నటువంటి ప్రభావాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రశంసించారు. "ఈ సమూహ ాలు గ్రామీణ ప్రాంత మౌలిక సదుపాయాల అభివృద్ధి కి మరియు గ్రామీణ సముదాయాల సమగ్ర అభ్యున్నతి కి చెప్పుకోదగినంత గా తోడ్పాటు ను అందించాయి" అని ప్రధాన మంత్రి అన్నారు. బ్యాంకు సఖి, కృషి సఖి, పశు సఖి మరియు మత్స్య సఖి ల పాత్ర ను మరియు సేవల ను ప్రధాన మంత్రి ఈ సందర్భం లో ప్రశంసించారు. "ఈ సోదరీమణులు దేశం లో ఆరోగ్యం మొదలుకొని డిజిటల్ ఇండియా వరకు చూసుకొంటే జాతీయ స్థాయి ప్రచార ఉద్యమాల కు క్రొత్త ఉత్తేజాన్ని జోడిస్తున్నారు అని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ్ డిజిటల్ సాక్షరత అభియాన్ ను నిర్వహిస్తున్న వారి లో 50 శాతాని కంటే ఎక్కువ గా మహిళలే ఉన్నారు. మరి 50 శాతం కంటే ఎక్కువ లబ్ధిదారులు కూడా మహిళలే అని ఆయన తెలిపారు. ఈ సాఫల్యాల పరంపర మహిళా శక్తి పట్ల నా నమ్మకాన్ని మరింత గా బల పరుస్తున్నది" అని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజలి యోజన ను అమలు పరచడం లో స్వయం సహాయ సమూహాలు సమధికోత్సాహం తో ముందంజ వేయాలంటూ ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో స్వయం సహాయ సమూహాల కు చెందిన సభ్యురాళ్లు ఎక్కడెక్కడ చొరవ తీసుకొన్నా, వారికి ఈ పథకం లోప్రాధాన్యాన్ని ఇవ్వడం జరుగు తుంది అని ఆయన అన్నారు.

ఈ సందర్భం లో కేంద్ర మంత్రు లు శ్రీ అర్జున్ ముండా, డాక్టర్ శ్రీ మన్‌సుఖ్ మండావియా, ఇంకా శ్రీ గిరిరాజ్ సింహ్ తదితరులు పాలుప ంచుకొన్నారు.

మహిళల లో విశేషించి ఆర్థిక గ్రామీణ మహిళల లో ఆర్థిక సశక్తికరణ మరియు ద్రవ్య సంబంధి స్వతంత్ర ప్రతిపత్తి ని పెంచాలనే ప్రధాన మంత్రి యొక్క దృష్టికోణం లో ఒక భాగమే నమో డ్రోన్ దీదీ మరియు లఖ్‌పతి దీదీ కార్యక్రమాలు. ఈ ఆలోచన ను మరింత గా ముందుకు తీసుకు పోవడం కోసం ప్రధాన మంత్రి లఖ్ పతి దీదీల ను సమ్మానిం చనున్నా రు. లఖ్ పతి దీదీ లు దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన - నేశనల్ రూం ల్ లైవ్ లీహుడ్ మిశన్ (ఎన్ఆర్ఎల ఎమ్) కు సాయం తో సాఫల్యాన్ని చేజిక్కించుకోవడం తో పాటు ఇతర స్వయం సహాయ సమూహాల సభ్యుల కు వారు సైతం ఎదిగేటట్టుగా ప్రేరణ ను కూడా అందిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో పదో తరగతి విద్యార్థి మృతి

హైదరాబాద్, మార్చి 11: రోడ్డు ప్రమాదంలో పదో తరగతి విద్యార్థి మృతి చెందిన ఘటన బంజారాహిల్స్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బోరబండ ప్రాంతానికి చెందిన భరణి సాయిలోకేశ్ (15) స్థానిక పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. బంజారాహిల్స్ నుంచి కేబీఆర్ పార్కు వైపు వెళ్తుండగా సిగ్నల్ వద్ద బైక్ అదుపు తప్పింది. దీంతో బైక్ నడిపిస్తున్న లోకేశ్ ఎగిరి కరెంట్ స్తంభానికి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రేవంత్ రెడ్డి శ్రీకారం..

భద్రాచలం, మార్చి 11: కాంగ్రెస్ సర్కార్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం నేడు శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద సొంత జాగా ఉన్న వారు ఇళ్లు నిర్మించుకోవడానికి 5లక్షల రూపాయల ఆర్థిక సాయం, ఇళ్లు లేని నిరుపేదలకు స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించబోతుంది ఈ పథకాన్ని నేడు భద్రాచలంలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ ప్రారంభించారు.. ముందుగా ఇందిరమ్మ ఇంటి మోడల్ ను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంలు అభిషేకించారు.. ఈ పథకం కోసం రూ.22,500 కోట్లు ఖర్చు చేయనున్నారు..ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇల్లాలి పేరుతో ఇల్లు ఇస్తామని అన్నారు. ఇంటి పట్టా కూడా ఆడబిడ్డ పేరుతో ఉంటే బాగుంటుందని తమ ప్రభుత్వం నమ్మిందని చెప్పారు.

తెలంగాణ ప్రజలను మోసం చేసింది కెసిఆరే..

చెప్పిన కథనే మళ్ళీ మళ్ళీ చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. కేసీఆర్ బీఆర్ఎస్ ను బొంద పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ కు ఖమ్మం జిల్లాకు బలమైన బంధం ఉందని తెలిపారు. కమ్యూనిస్టు కాంగ్రెస్ ల మధ్య గతంలో ఎన్ని కొట్లాటలు ఉన్నా.. ఇప్పుడు కలిసి అభివృద్ధిలో పాల్గొంటున్నారని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా కాంగ్రెస్ వైపు ఉన్నారు.. కేసీఆర్ ను నమ్మలేదని ఆరోపించారు. రూ.400 ఉన్న సిలిండర్ 1200 చేసిన ఘనత మోడీ, కేసీఆర్ లేదనని విమర్శించారు. భట్టి విక్రమార్క అదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేశారని,.. ఆ సమయంలో ప్రజల వద్ద నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకే ఉచిత కరెంట్ ఇచ్చామని పేర్కొన్నారు.

మీరు ఇళ్లు కట్టించిన చోట ఓట్లు ఆడిగేదే లే..

పార్టీ కండువా కప్పుకున్న వారికి ఏమి ఇవ్వబోమని అంటూ .. పేద వారికి అన్ని పథకాలు ఉంటాయన్నారు. అడిగిన పేద వారికి ఇస్తామని తెలిపారు. డబుల్ బెడ్ రూం ఉన్న ఊర్లో ఓట్లు వేయించుకో కేసీఆర్.. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు వేయించుకుంటామని అన్నారు.

బిజెపి నేతలు.. మీరు కట్టిన ఇళ్లు ఎక్కడ

మోడీ హామీ ఇచ్చిన ఇళ్లు ఇచ్చారని కిషన్ రెడ్డి, ఈటల, లక్ష్మణ్ లని నిలదీశారు రేవంత్ . మీరు నిజంగా ఇళ్లు కట్టిస్తే అక్కడ ప్రజలను తాము ఓటు అడగబోమన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు ఆందోళనలు చేస్తుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులను బలి తీసుకుంటుందని ఆరోపించారు. 20 కోట్ల ఉద్యోగాలు ఇప్పటి వరకు దేశంలో ఇవ్వాలని,? ఇచ్చారా ఇచ్చి ఉంటే తెలంగాణలో నిరుద్యోగం ఉండేది కాదని సీఎం చెప్పారు. తెలంగాణలో ఖమ్మంకు ప్రత్యేక స్థానం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

బీఆర్ఎస్, బీజేపీలు ఒకటే ..

బీఆర్ఎస్, బీజేపీలు ఒకటే అని అన్నారు. ఈ రెండు పార్టీలు పదేళ్ల పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకున్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఈ రెండు పార్టీలు కుమ్మక్కై లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని చూస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు చీకటి ఒప్పందంలో భాగంగానే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం కల్వకుంట్ల కుటుంబంలోని నలుగురే ఆ పార్టీలో మిగులుతారని అన్నారు. తమతో పెట్టుకోవద్దని.. కాంగ్రెస్‌తో పెట్టుకున్న వారు బాగుపడ్డట్లు చరిత్రలో లేదని అన్నారు.

ప్రతి పైసా పేదల కోసం ఖర్చు చేస్తాం..డిప్యూటీ సిఎం భట్టి

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అర్హులైన అందరికీ ఇళ్లు రాబోతున్నాయని తెలిపారు. గత పదేళ్ల కాలంలో పేద వాళ్లకు ఇళ్లు ఇచ్చిన పాపం లేదని అన్నారు. పోరాటం చేస్తామనే వారికి సవాల్ చేస్తున్నామని.. విమర్శలు చేసే మీ మెప్పు కోసం ఈ హామీలు ప్రకటించలేదని అన్నారు. తెచ్చిన రాష్ట్రాన్ని కాపాడాలని ఆరు గారంటీలు ప్రకటించామని తెలిపారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో ప్రకటించి ఇస్తున్నామని, తాము తూ తూ మంత్రంగా ప్రకటించడం లేదని తెలిపారు.

పేదల కళ్లలో ఆనందం చూడటమే కాంగ్రెస్ లక్ష్యం- సీతక్క

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎప్పుడు పేదల పక్షం.. పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రతి గారంటీని పేదలకు అందిస్తావని తెలిపారు. గతంలో ఆర్టీసీ రెట్లు పెంచితే.. కాంగ్రెస్ మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని పేర్కొన్నారు. శ్రీరామ చంద్రుడు ఆలయం వద్ద చెబుతున్నాం హామీలన్నీ అమలు చేస్తామని మంత్రి సీతక్క చెప్పారు.

సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తాం..

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సాక్షాత్తు భద్రాద్రి రాముడి సమక్షంలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. మొందికుంట ప్రాజెక్ట్, పాలెం వాగు ప్రాజెక్ట్, పగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కు.. సీతారామ ద్వారా జిల్లా మొత్తం నీళ్ళు ఇచ్చే ప్రక్రియ చేపడుతామన్నారు. అంతేకాకుండా.. కరకట్టను పూర్తి చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన అప్పులున్నప్పటికి అన్నింటినీ నెరవేరుస్తామని హామీ ఇస్తామని అన్నారు.

కాంగ్రెస్ ది చేతల ప్రభుత్వం- పొంగులేటి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం అయిన ఇళ్ల పథకం అమలు అవుతుందని తెలిపారు. రాముల వారికి ఇస్తానన్న వంద కోట్లు కూడా ఇవ్వకుండ కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. ఇది చేతల ప్రభుత్వం.. గతంలో పింక్ పర్ట్ లు తీసుకున్న వారికే పథకాలు వచ్చాయని పేర్కొన్నారు. ఇప్పుడు ఏ పథకం అలా ఉండదని మంత్రి పొంగులేటి తెలిపారు.

త్వరలో పోడు భూములకు పట్టాలు పంపిణీ..

త్వరలోనే అర్హులైన గిరిజనులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల సంక్షేమం అని అన్నారు. తమ ప్రభుత్వానికి భద్రాద్రి రాముడి ఆశీస్సులు ఉన్నాయన్నారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని ఫైర్ అయ్యారు. డబుల్ ఇండ్ల పేరుతో కేసీఆర్ పేదలను మోసం చేశారని నిప్పులు చెరిగారు. కేసీఆర్ పదేళ్లలో రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. భద్రాది రాముడిని కూడా కేసీఆర్ మోసం చేశారని విమర్శలు గుప్పించారు. భద్రాద్రికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి కేసీఆర్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ కింద పార్టీలకు అతీతంగా ఇళ్లు కట్టిస్తామని స్పష్టం చేశారు.

భద్రాద్రి రామయ్య సేవలో రేవంత్

ముందుగా రేవంత్ రెడ్డి భద్రాద్రి రామయ్యను దర్శించుకు న్నారు. అనంతరం వేద ఆశీర్వచనం పండితులు ఇవ్వగా, స్వామి వారి ప్రసాదం, చిత్రపటాలను దేవస్థానం ఈవో రమాదేవి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి పోస్టర్ ను సిఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి,ఇతర మంత్రులు విడుదల చేశారు

మైనింగ్‌లో వడ్డెరలకు 20% రిజర్వేషన్లు అమలు చేయాలి

– ముఖ్యమంత్రికి జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేష్ విజ్ఞప్తి



హైదరాబాద్ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనింగ్ లో వడ్డెరలకు 20% రిజర్వేషన్లు ఇస్తానని పేర్కొన్న హామీని అమలు చేయాలని జాతీయ వడ్డెర సంఘం డిమాండ్ చేసింది .ఈ మేరకు సోమవారం జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేష్ నేతృత్వంలో ప్రతినిధుల బంధం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేముల వెంకటేష్ మాట్లాడుతూ కాంట్రాక్టు పనులలో కూడా ఇస్తున్న 15 శాతం రిజర్వేషన్లను 20 శాతానికి పెంచాలని కోరారు. అలాగే వడ్డేరలను ఎస్టి లలో చేర్చాలని, అందుకు క్యాబినెట్లో తీర్మానం చేయాలని ఆయన ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో పీటల శ్రీధర్ ,వల్లప్ప శివకుమార్,పీటల కటాల్, బండారి కుమార్ తదితరులు పాల్గొన్నారు

నేటి కందం- నేటికి అందం

దండిని తమ కేంద్రముగా
దండిగ సత్యాగ్రహమ్ము తాదాత్మ్యముతో
నిండుగ జరిపిన ఘనులకు
దండము లందించుచుంటి దార్శనికులుగన్

(మార్చి 12 విశేషం)

-రాధశ్రీ
సెల్:9494481210

ప్రపంచ శాంతి స్థాపనలో విఫలమవుతున్న ఐరాస

రెండవ ప్రపంచ యుద్ధం (1939 – 45) నేపథ్యంలో 1945లో సంక్షోభాల నివారణ ఉద్దేశంతో ఏర్పడిన ఐక్యరాజ్యసమితి (ఐరాస) పలు దేశాల మధ్య నెలకొన్న తీవ్ర విభేదాలు, యుద్ధ వాతావరణం, ప్రత్యక్ష యుద్ధాలను నిలువరించడంలో విఫలం అవుతున్నట్లు గత చరిత్ర రుజువు చేస్తున్నది. 1914 – 19 మధ్య జరిగిన మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచ దేశాల ఉమ్మడి వేదికగా యుద్ధాల నివారణ ఉద్దేశంతో "లీగ్ ఆఫ్ నేషన్స్" అనబడే సంస్థ ఏర్పడింది. ఈ సంస్థ కూడా రెండవ ప్రపంచ యుద్ధాన్ని ఆపలేకపోవడంతో 1945లో పెద్ద ఎత్తున ఐరాస అనబడే పటిష్ట సంస్థ ఏర్పడి నేటికీ కొనసాగుతున్నది. ఐరాస ప్రయాణంలో ఎదుర్కొంటున్న పరిమితులు, సమకాలీన సంఘర్షణల నేపథ్యంలో పెద్దన్న పాత్ర పోషిస్తూ సంక్షోభాలను నిలువరించడంలో ఒకటికి పది సార్లు విఫలం కావడం, కాగితాల వరకు మాత్రమే పరిమితం కావడం విచారకరం.

యుద్ధాల ముగింపులో ఐరాస ప్రేక్షక పాత్ర:

2022 ఫిబ్రవరి 24న ప్రారంభమైన గత రెండేళ్లుగా కొనసాగుతున్న భీకర ఉక్రెయిన్ – రష్యా యుద్ధం ముంగింపేలేని నిప్పుల కొలిమి వలె కాలుతూ ఉన్నది. ఈ భీకర యుద్ధంలో ఇరుపక్షాల నుంచి 1.3 లక్షల ప్రాణాలు కోల్పోవడం, 4 లక్షల వరకు గాయపడడం జరిగింది. ఉక్రెయిన్ – రష్యా యుద్ధానికి ముగింపు పలకడానికి 23 ఫిబ్రవరి 2023న నిర్వహించిన అత్యవసర ఐరాస సర్వసభ్య సమావేశంలో యుద్ధాన్ని వెంటనే బేషరతుగా ఆపాలని 141 దేశాలు కోరగా, 07 దేశాలు వ్యతిరేకించగా, 32 దేశాలు ఓటింగులో పాల్గొనలేదు. మెజారిటీ సభ్యులు యుద్ధం ఆపాలంటూ రష్యాను కోరినప్పటికీ ఐరాస తీర్మానం ఏ విధమైన ప్రభావాన్ని చూపలేదు. 07 అక్టోబర్ 2023న ప్రారంభమైన ఇజ్రాయిల్ – హమాస్ యుద్ధం కూడా గత నాలుగు మాసాలకు పైగా కొనసాగడం, పాలస్తీనా ప్రాంతాలు నేల మట్టం కావడం, పిల్లలు సహితం ప్రాణాలను కోల్పోవడం, ఆవాస ప్రాంతాల్లో కూడా దాడులు జరగడంతో 29,000 వరకు పాలస్తీనీయన్లు, 1,410 ఇజ్రాయిలీల ప్రాణాలు గాల్లో కలవడం ఐరాసతో పాటు మానవాళి కూడా మౌనంగా చూస్తూనే ఉన్నది.

అడ్డుపడుతున్న ఐరాస భద్రతా మండలి వీటో పవర్:

ఐరాస భద్రతా మండలి (సెక్యూరిటీ కౌన్సిల్) సభ్య దేశాలకు వీటో పవర్ ఉండడం, శాశ్వత సభ్యుల మధ్య విభేదాలు నెలకొని ఉండడంతో ఉక్రెయిన్ – రష్యా యుద్ధానికి చరమ గీతం పాడడంలో, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను తగ్గించడంలో ఐరాస విఫలం అవుతున్నది. బలమైన దేశాలు భద్రతా మండలిలో సభ్యులు కావడం, ఆ సభ్యులకు వీటో పవర్ ఉండడంతో ఎవరి దారిలో వారు నడవడంతో సంక్షోభాల పరిష్కారం ఎండమావిగా తోస్తున్నది. ఇలాంటి సందర్భాల్లో ఐరాస ప్రేక్షక పాత్రను వహించడం, పీస్ కీపింగ్ మిషన్స్ పంపడానికి మాత్రమే పరిమితం కావడంతో యుద్ధాలకు ముగింపు కనిపించడం లేదు. ప్రపంచ శాంతి భద్రతలను కాపాడడానికి ఐరాస భద్రతా మండలిలో సభ్యత్వం ఉన్న 5 దేశాల నిర్ణయాలు మాత్రమే పరిష్కారానికి అర్హత కలిగి ఉండడంతో మిగిలిన 190 సభ్య దేశాల అభిప్రాయాలకు విలువ లేకుండా పోతున్నది. ఐరాస భద్రతా మండలి శాశ్వత సభ్య దేశాల చేతుల్లో నిర్ణయాలు ఉండడం, ఐదు సభ్య దేశాలు ఏకాభిప్రాయాలకు రాకపోవడంతో ఐరాస ఏర్పాటు ఉద్దేశాలు నీరుగారి పోతున్నాయి.

ఐరాస భద్రతా మండలిని విస్తరించలేమా !

భద్రతా మండలిని విస్తరించి భారత్ లాంటి మరి కొన్ని దేశాలను భద్రతా మండలిలోకి శాశ్వత సభ్యులుగా తీసుకోవడం, వీటో పవర్ సూత్రాన్ని తొలగించి మెజారిటీ సభ్యుల అభిప్రాయాలను విధిగా అమలు పరచడం, భద్రతా మండలి సభ్యత్వాలను కాలపరిమితులతో మార్చడం, పీస్ కీపింగ్ మిషన్స్ స్వతంత్రంగా పని చేయడం, దౌత్య పరిష్కారాలను వెతకడం లాంటి సంస్కరణలు తీసుకుంటేనే ఐరాస నిర్ణయాలకు విలువ ఉంటుంది, ప్రపంచ శాంతి నీడ భూగోళ మానవాళిని సంరక్షిస్తుంది.

ఐరాస ఉద్దేశాలు ఆదర్శప్రాయంగా ఉన్నప్పటికీ వాటి అమలుకు నియమనిబంధనల సంకెళ్లు పడడంతో యుద్ధాలను నిలువరించడంలో ఐరాస ప్రేక్షక పాత్రగా మిగిలి పోవడం విచారకరం, ఆక్షేపణీయం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

ఒకే పార్లమెంట్ స్థానంలో వేరువేరు పార్టీల నుంచి నల్లారి బ్రదర్స్ పోటీ..

చిత్తూరు మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పి వి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసిన నల్లారి అమర్నాథ్ రెడ్డి వారసులుగా రాజకీయాల్లో కొనసాగుతున్న అన్నదమ్ములు కిరణ్, కిషోర్ లు ఇప్పుడు 2024 సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. నల్లారి సోదరులు ఉమ్మడి చిత్తూరు జిల్లా పాలిటిక్స్?లో దాదాపు 5 దశాబ్దాలకు పైగా ఉన్న కుటుంబం.

మాజీ సీఎం నల్లారి కిరణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్?లు ఇద్దరూ తొలిసారి ఒకే పార్లమెంట్ స్థానంలో వేరువేరు పార్టీల నుంచి ఒకరు ఎంపీగా మరొకరు ఎమ్మెల్యేగా పోటీ చేస్తారన్న ప్రచారం నడుస్తుంది. ఇప్పటికే పీలేరు అసెంబ్లీకి టిడిపి అభ్యర్థిగా మాజీ సీఎం కిరణ్ తమ్ముడు నల్లారి కిషోర్ పోటీకి సిద్ధమయ్యారు. 2104, 2019 సార్వత్రిక ఎన్నికల్లో పీలేరు అసెంబ్లీ నుంచి పోటీ చేసి ఓటమిపాలైన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మూడోసారి అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. టిడిపి అభ్యర్థిగా పీలేరు నుంచి బరిలో ఉండనున్నారు. ఈ మేరకు టిడిపి అధిష్టానం కూడా నల్లారి కిషోర్ పోటీపై క్లారిటీ కూడా ఇచ్చింది. పీలేరు టిడిపి అభ్యర్థిగా ప్రకటించింది. ఇక రాష్ట్ర విభజన తర్వాత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న మాజీ సీఎం కిరణ్ 2024 సార్వత్రిక ఎన్నికలపై దృష్టి పెట్టారు. పదేళ్ల గ్యాప్ తర్వాత తిరిగి పోటీకి సిద్ధమవుతున్నట్లు ఇప్పటికే అనుచరగణంతో అభిప్రాయాన్ని పంచుకున్న మాజీ సీఎం కిరణ్ ఎక్కడి నుంచి పోటీలో ఉంటారన్న దానిపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు.

ప్రస్తుతం బిజెపిలో కొనసాగుతున్న మాజీ సీఎం కిరణ్ పొత్తులో భాగంగా ఎంపీగా పోటీ చేస్తారన్న చర్చ కేడర్?లో నడుస్తోంది. ఇందులో భాగంగానే రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా బరిలో ఉంటారని తెలుస్తోంది. టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా మాజీ సీఎం కిరణ్ రాజంపేట పార్లమెంటు నుంచి బరిలో దిగితే అదే పార్లమెంట్ పరిధిలోని పీలేరు అసెంబ్లీ నుంచి తమ్ముడు నల్లారి కిషోర్ అభ్యర్థిగా పోటీ చేయబోతున్నారు. దీంతో అన్నదమ్ములు ఇద్దరూ రాజంపేట ఎంపీగా ఒకరు, పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మరొకరు ఎన్నికల బరిలో ఉండడం ఉమ్మడి చిత్తూరు పాలిటిక్స్‌లో ఆసక్తికర పరిణామంగా మారబోతోంది. అయితే పొత్తుల లెక్క తేలినా పోటీ చేసే స్థానాలపై క్లారిటీ లేకపోవడంతో రాజంపేట పార్లమెంటు నుంచి బిజెపి పోటీ చేస్తుందా లేదా అన్న దానిపై సస్పెన్స్ వీడటం లేదు. దీంతో అన్నకు బిజెపి నుంచి ఛాన్స్ దక్కే అవకాశంపై ఊహాగానాలే వినిపిస్తున్నాయి. అయితే రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా మాజీ సిఎం కిరణ్ పోటీ చేస్తారని పెద్ద ఎత్తున స్థానిక కేడర్?లో ప్రచారం కూడా కొనసాగుతోంది.

2014, 2019 ఎన్నికలకు దూరంగా ఉన్న మాజీ సీఎం కిరణ్ 2024 ఎన్నికల బరిలో ఉంటానని ఇప్పటికే కిరణ్ కేడర్?కు క్లారిటీ ఇవ్వడమే ఈ ప్రచారానికి కారణం అవుతుంది. అయితే కిరణ్ పోటీ పై బిజేపీ అధిష్ఠానం నుంచి ఇప్పటిదాకా నో క్లారిటీ అన్నట్లు పరిస్థితి నెలకొంది. రాజంపేట పార్లమెంట్ పరిధిలో మైనారిటీ ఓటర్లు రెండున్నర లక్షలకు పైగా ఉండడంతో బిజెపి పోటీపై ఆచితూచి వ్యవహరిస్తోంది. అయితే కిరణ్?కు రాజంపేట పార్లమెంట్ పరిధిలో పట్టు ఉండడంతో ఆయన్ని బరిలో దింపాలన్న ఆలోచన బిజెపి హై కమాండ్?లో బలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి కిరణ్ పోటీ చేస్తారన్న ప్రచారం ఆయన అనుచరుల్లో కేడర్?లో జోష్?ను నింపుతోంది. ఇదే జరిగితే నల్లారి సోదరుల మధ్య గత ఐదేళ్లకు పైగా ఉన్న మనస్పర్థలు ఎన్నికల్లో ఎలా పనిచేస్తాయో కేడర్?కి అంతుచిక్కని పరిస్థితిగా మారింది. ఇద్దరి మధ్య మాటలు లేకపోయినా బిజెపి అభ్యర్థిగా అన్న టిడిపి అభ్యర్థిగా తమ్ముడు ఎన్నికల ప్రచారంలో ఎలాంటి వ్యూహ ప్రతి వ్యూహాలు అనుసరిస్తారోనన్న చర్చ క్యాడర్ లో ఆసక్తిని కల్గిస్తోంది.

రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఉన్న పీలేరులో అన్న కమలం గుర్తుతో తమ్ముడు సైకిల్ గుర్తుతో కలిసి ప్రచారం నిర్వహిస్తే ఆసక్తికర పరిణామంగానే ఉంటుందని స్థానికుల్లో చర్చ నడుస్తుంది. మాజీ సీఎంగా కిరణ్ సైలెంట్?గా ఉన్న సమయంలో కేడర్?ను కాపాడుకునేందుకు సైకిల్ ఎక్కిన తమ్ముడు నల్లారి కిషోర్ తీరును తప్పు పట్టడంతో నల్లారి సోదరుల మధ్య గ్యాప్ పెరిగిపోయింది. దాదాపు 5 ఏళ్లకు పైగా కిరణ్ కిషోర్ మధ్య మాట్లాడుకోవడాలు లేకపోగా సొంతూరు నగిరిపల్లికి వచ్చినా మాజీ సీఎం కిరణ్ కలికిరిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కి పరిమితం కావాల్సి వస్తుంది. సొంతింటి గడప తొక్కేందుకు ఇబ్బంది పడ్డ కిరణ్ ఎన్నికల పొత్తు వ్యవహారంతో అన్నదమ్ముల మధ్య సఖ్యతకు చాన్స్ దక్కే అవకాశం ఉందన్న చర్చ నడుస్తోంది. మిత్రపక్షం అభ్యర్థులుగా ఇద్దరు పోటీ చేస్తే అన్నదమ్ముల కలయిక చూడాలని అనుచర గణం కూడా ఉబలాటపడుతుంది.

స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి (ఎస్ఐబీ) డీఎస్పీ ప్రణీత్ రావుపై కేసు నమోదు

–ఎస్ఐబీ కార్యాలయం కంప్యూటర్ల నుండి అనధికారికంగా రహస్య సమాచారం సేకరణ

హైదరాబాద్ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): గత కేసీఆర్ ప్రభుత్వంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి (ఎస్ఐబీ) డీఎస్పీగా పనిచేసిన దుగ్యాల ప్రణీత్ రావు కేసు దర్యాప్తులో పోలీసులు వేగం పెంచారు. ఈ కేసు విచారణ సమయంలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. దర్యాప్తులో భాగంగా ప్రణీత్ రావుపై పంజాగుట్ట పోలీసులు ఈరోజు(ఆదివారం) కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు మరికొంత మందిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐబీ అదనపు ఎస్పీ డి.రమేష్ ఫిర్యాదు మేరకు ఈ కేసును పోలీసులు నమోదు చేశారు. ఎస్ఐబీ కార్యాలయంలోని రెండు గదుల్లో ఉన్న 17 కంప్యూటర్లను ప్రణీత్‌రావు అనధికారికంగా రహస్య సమాచారాన్ని సేకరించినట్లు అధికారులు గురించారు. ఇటీవల స్వాధీనం చేసుకున్న కొన్ని కంప్యూటర్లలో కీలక రికార్డులు మాయమైనట్లు అధికారులు గుర్తించారు. ఎలక్ట్రానిక్ డివైసుల్లోని డేటా, ఇతర డాక్యుమెంట్లు మాయ కావడం పోలీసుశాఖతో పాటు రాజకీయ వర్గాల్లోనూ ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత తన వద్ద ఉన్న సమాచారాన్ని ఇతర హార్డ్ డిస్కుల్లోకి ప్రణీత్ రావు మార్చుకున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రణీత్ రావు మీద ఏపీసీ 409, 427, 201, 120(బీ), పీడీపీపీ, ఐటీ యాక్ట్‌లను పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శాఐ (స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్) డీఎస్పీగా పని చేసిన దుగ్యాల ప్రణీత్ రావు సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ డీజీపీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు ఆయనపై పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం మారటంతో ఆయన వ్యవహారశైలిపై విచారణ చేయించారు. విచారణలో అది నిజమని తేలటంతో తాజాగా.. ఆయనను తెలంగాణ ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

శ్రీముఖలింగ క్షేత్రంలో చక్రతీర్థ స్నానాలు..

శ్రీకాకుళం, మార్చి 11: ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పాడ్యమి రోజున జిల్లాలోని జలుమూరు మండలం శ్రీముఖలింగం క్షేత్రంలో నిర్వహించే చక్ర తీర్థ స్నానాలకు సోమవారం లక్షలాది మంది భక్తులు వచ్చి పుణ్యస్నానాలు చేశారు. నదిలో ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలు నాలుగు రోజులపాటు నిర్వహిస్తారు. శ్రీకాకుళం జిల్లా నుంచే కాకుండా సరిహద్దు ఒరిస్సా రాష్ట్రం నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ఈ చక్రతీర్థ స్నానాలకు తరలివస్తారు.

ఈ కార్యక్రమానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శ్రీముఖలింగం ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు కూడా నిర్వహించారు. స్నానాలకు నదిలో అవసరమైన నీటిని వంశధార ఇంజనీరింగ్ అధికారులు ఆదివారం గొట్ట బ్యారేజ్ నుండి విడుదల చేశారు. ఈ నదిలో శ్రీముఖలింగ క్షేత్ర ఉత్సవ విగ్రహాలకు పుణ్యస్నానాలు నిర్వహించి, అనంతరం నందీశ్వరుడిపై ఊరేగింపు నిర్వహిస్తారు.

తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తూ తన జీవితాన్ని దేశ సేవకు అంకితం

– తండ్రి మిలిటరీ యూనిఫాం ధరించి ఆర్మీ లో అత్యున్నత పదవి పొందిన యువతి

న్యూ ఢిల్లీ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);దేశం కోసం ప్రాణాలు అర్పించిన తన తండ్రి మిలిటరీ యూనిఫాం ధరించి ఓ యువతి భారత ఆర్మీ లో అత్యున్నత పదవి చేపట్టింది. తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తూ తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేసింది. దాదాపు 20 ఏళ్ల క్రితం మేజర్ నవ్‌నీత్ వాట్స్ జమ్మూకశ్మీర్‌లో విధులు నిర్వహిస్తూ అమరుడయ్యారు. అయితే, మూడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయిన ఆయన కుమార్తె ఇనాయత్ వాట్స్ తండ్రి దేశభక్తిని పుణికిపుచ్చుకుని తాజాగా సైన్యంలో చేరింది. ఆర్మీలో అత్యున్నత పదవి చేపట్టింది. ఇటీవలే చెన్నైలోని ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడమీలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఇనాయత్.. మిలిటరీ ఇంటెలిజెన్స్ విభాగంలో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన పాసింగ్ ఔట్ పరేడ్‌కు ఆమె తన తండ్రి యూనిఫాం ధరించి అక్కడున్న వారందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ సందర్భంగా ఆమెకు స్వాగతం పలుకుతూ ఇండియన్ ఆర్మీ పోస్టు పెట్టింది. ఆర్మీ డాటర్ లెఫ్టినెంట్ ఇనాయత్ వాట్స్‌కు స్వాగతం అంటూ ట్వీట్ చేసింది. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. ఇనాయత్ ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. 2023 ఏప్రిల్‌లో ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ లో చేరింది. కాగా, చండీగఢ్‌కు చెందిన మేజర్ నవ్‌నీత్ వాట్స్ 3 గోర్ఖా రైఫిల్స్ రెజిమెంట్‌లోని 4వ బెటాలియన్‌లో విధులు నిర్వర్తించారు. 2003 నవంబర్‌లో శ్రీనగర్‌లో ఆర్మీ చేపట్టిన ఉగ్రవాద ఏరివేత చర్యల్లో ఆయన అమరుడయ్యారు. ఆ సమయంలో అత్యున్నత ధైర్యసాహసాలను ప్రదర్శించిన మేజర్ నవ్‌నీత్ వాట్స్‌కు కేంద్రం శౌర్య పురస్కారం ప్రకటించింది.

హనుమకొండలోని శాయంపేట రైల్వే గేటువద్ద ఘోర ప్రమాదం

– శాతవాహన రైలు రైలు ఢీకొని గొర్రెల కాపరి సహా 80 గొర్రెలు మృతి

హనుమకొండ మార్చ్ 101 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: హనుమకొండలోని శాయంపేట రైల్వే గేటువద్ద ఘోర ప్రమాదం జరిగింది. రైలు ఢీకొని గొర్రెల కాపరి సహా 80 గొర్రెలు మృతిచెందాయి. శాతవాహన రైలు వస్తుండటంతో శాయంపేట రైల్వే గేటు వద్ద గార్డు గేటు వేశారు. అయితే రైలు అప్పుడే వస్తుందా అనుకున్నాడో ఏమో.. కాపరి తన గొర్రెలను కొట్టకుని ట్రాక్ దాటే ప్రయత్నం చేశారు. కానీ, రైలు అనుకున్న దానికంటే వేగంగా రావడంతో గొర్రెలు పట్టాలపైన ఉండిపోయాయి. వాటిని తప్పించే క్రమంలో కాపరిని కూడా రైలు ఢీకొట్టింది. దీంతో గొర్రెలతో పాటు అతడు కూడా అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం ధాటికి గొర్రెల మృతదేహాలు పట్టాలపై చెల్లాచెదురుగా పడి ఉనాన్నయి. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భారతీయ తొలి బహుజన ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే

– బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్

జడ్చర్ల మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్);చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి పురస్కరించుకొని, జడ్చర్ల నియోజకవర్గం లోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యం లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, తొలి బహుజనఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావ్ పూలే సహ ధర్మచారిని అని తెలిపారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడ ఎతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి దళితవాడలో,బాలికలు, మహిళలకు విద్య నేర్పించాలని తెలి పారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరా టం చేయటం తమ సామాజిక బాధ్య తగా ఆమె విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి నమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె భారతదేశంలో మొట్టమొదటమహిళా మండలి స్థాపించిన ఆమె అనాధలకు, నిరాశ్రయులకు, వితంతువులకు, ఆశ్రయమిచ్చి రక్షణ కల్పించారని తెలిపారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లోబీసీ హాస్టల్ వార్డెన్ యాదయ్య, బీసీసేన మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, జిల్లా నాయకులకు కురువగడ్డ పల్లి గోపాల్, కట్ట మురళి, గోనెలరాధాకృష్ణ, వెంకటేష్, ఎటఅజిజ్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శ మూర్తి సావిత్రి బాయి పూలే

హైదరాబాద్ మార్చ్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సావిత్రి బాయి పూలే 127 వ వర్ధంతి సందర్భముగా నల్లకుంట శతాబ్దిభవన్లో శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ నేతృత్వం లో మహాతల్లికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. ఈ రోజు మహిళలు మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారంటే కారణం సావిత్రిబాయి పూలే ఆదర్శం మూర్తి అని కొనియాడారు.

అరడజను పార్టీలతో పొత్తుతో, ఎత్తులతో, జిత్తులతో చంద్రబాబు రాజకీయం

– మండిపడ్డ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి

బాపట్ల మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తాను ఒంటరిగానే రాబోయే ఎన్నికలకు వెళ్తున్నానని.. తనను ఓడించేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు పొత్తులతో సిద్ధమయ్యారని సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు జేబులో ఉన్న మరో జాతీయ పార్టీ తన మీద దాడి చేయడానికి రెడీగా ఉందని అన్నారు. ప్రజల చేతులో చిత్తుగా ఓడిపోయిన పార్టీలు, ఓడిపోయిన వ్యక్తులు పొత్తులో ఉన్నారని చెప్పారు. అరడజను పార్టీలతో పొత్తుతో, ఎత్తులతో, జిత్తులతో రాజకీయం నడుపుతున్నారని మండిపడ్డారు. జగన్ అనే ఒక్కడు చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెత్తించాడని అన్నారు. చంద్రబాబు ముగ్గురుతో కలిసి పొత్తు అంటున్నాడన్నారు. ఆదివారం నాడు మేదరమెట్ల వద్ద 'సిద్ధం' చివరి బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. పేదలను గెలిపించాలని తాను పోరాడుతున్నానని తెలిపారు. ధర్మం, అధర్మంలా మధ్య ఎన్నికల యుద్ధం జరుగుతుందని అన్నారు. తనకు స్టార్ క్యాంపైనర్లు లేరని స్పష్టం చేశారు. నక్షత్రాలు ఎన్ని ఉన్నాయో అంత మంది పేదింటి స్టార్ క్యాంపైనర్లు తనకు ఉన్నారని చెప్పారు. నాలుగు రోజుల్లోనే రాబోయే ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని తెలిపారు.

ప్రత్యేక హోదా విషయంలో మాట తప్పిన చంద్రబాబు

లంచాలు, వివక్ష లేని పాలనతో మన ఫ్యాన్‌కి కరెంట్ వస్తుందన్నారు. మ్యానిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేశామని చెప్పారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తుకొచ్చే ఒక్క స్కీము కూడా లేదని ధ్వజమెత్తారు. 2014లో ఇచ్చిన హామీలు టీడీపీ కూటమి అమలు చేయలేదని చెప్పారు. ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు మాట తప్పారని చెప్పారు. మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు పొత్తుల డ్రామాతో అందరి ముందుకు వస్తున్నాడని అన్నారు. చంద్రబాబు పొత్తులతో ప్రజలకు ఏమైనా ప్రయోజనం కలిగిందా అని ప్రశ్నించా రు. తమ ప్రభుత్వం సంక్షేమ పథకా లను ప్రతి ఇంటికి అందించిందని తెలిపారు. రూ. 2.65 లక్షల కోట్లు నేరుగా ప్రజలకు అందించామని అన్నారు. డీబీటీ, నాన్ టీబీటీ ద్వారా రూ. 3.75 లక్షల కోట్లు 58 నెలల కాలంలో ప్రజలకు అందించామని వివరించారు. సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ఏపీ శ్రీలంక అవుతుందని ప్రచారం చేశారన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న 8 సంక్షేమ పథకాలకు రూ. 75 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. చంద్రబాబు చెబుతున్న పథకాలకు మరో రూ. 87,312 కోట్లు కావాలని వివరించారు. ఎన్నికల్లో వలంటీర్ల పాత్ర కీలకమని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వలంటీర్లు వివరించాలని సీఎం జగన్ పేర్కొన్నారు.

వారి పొత్తులను ఎవరూ స్వాగతించడం లేదు

- ఏపీకి బీజేపీ ఏమీ చేయలేదు- షర్మిల

విజయవాడ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ పొత్తుపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. ఈ పొత్తులను ఎవరూ స్వాగతించడం లేదని ఆమె వ్యాఖ్యానించారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా బీజేపీతో పొత్తు ఎందుకు అని టీడీపీ, జనసేనలను ఆమె ప్రశ్నించారు. అసలు ఏపీలో ప్రత్యేక హోదా ఊసే లేకుండా చేశారని మండిపడ్డారు. జగన్, చంద్రబాబు హోదాపై ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు. " ఏపీకి వెన్నుపోటు పొడిచిన బీజేపీతో పొత్తు ఎలా పెట్టుకున్నారు. గతంలో పొత్తుతో గెలిచారు. ఆ తరువాత మోదీని తిట్టారు. పవన్ కళ్యాణ్, జగన్‌లను కూడా నేను అడుగుతున్నా. జగనన్న అయితే బీజేపీతో రహస్య పొత్తుతో నడుస్తున్నారు. అందుకే ఒక్కసారి కూడా బీజేపీని నిలదీయలేదు. బీజేపీకి బానిసగా బతకాల్సిన ఖర్మ ఎందుకు?. బీజేపీతో జగన్ రహస్య ఒప్పందం కాబట్టే అవినీతిని పట్టించుకోరు. బీజేపీకి తొత్తులుగా ఉంటే సీబీఐ, ఈడీ పని చేయవు. మిమ్మల్ని ప్రశ్నిస్తే వెంటనే వారు వాలిపోతారు. 'సిద్దం' సభలతో కోట్ల రూపాయల ప్రజా ధనం వృథా చేస్తున్నారు. అంత డబ్బులతో జనాలను పోగేసుకుని మళ్లీ మాయ చేస్తున్నారు. బీజేపీతో అంటకాగే పార్టీ లకు ప్రజలు బుద్ధి చెప్పాలి" అని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆమె మీడియాతో మాట్లాడారు.

ఏపీకి బీజేపీ ఏమీ చేయలేదు: షర్మిల

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆంధ్రప్రదేశ్‌కు ఏమీ లేదని వైఎస్ షర్మిల అన్నారు. బీజేపీ పదేళ్లుగా అధికారంలో ఉన్నా ఏపీకి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు అని చెప్పిన బీజేపీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. " పదేళ్లల్లో ఎంతమందికి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పగలరా?, ఏపీలో కోటి ఉద్యోగాలు రావాల్సి ఉంది.. ఎన్ని ఇచ్చారు?. బీజేపీ అందరినీ మోసం చేసింది కాబట్టే కాంగ్రెస్ ప్రశ్నిస్తుంది. యువకుల కోసం కాంగ్రెస్ నేషనల్ మ్యానిఫెస్టో విడుదల చేసింది. 'భర్తీ భరోసా' పేరుతో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. 25 ఏళ్లలోపు ఉన్న డిగ్రీ, గ్రాడ్యుయేట్, ప్రొఫెషనల్ కోర్సుల వారికి అప్రంటీస్ ద్వారా ఏడాదికి లక్ష ఇస్తాం. పేపర్ లీక్‌లను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలు తీసుకొస్తాం. జొమాటో, క్యాబ్ హోల్డర్స్ వంటి వారికి ఎటువంటి భద్రతా లేదు. ఇటువంటి వారికి సోషల్ సెక్యూరిటీ ఉండేలా చట్టాలు తీసుకొస్తాం. 'యువ రోషిణి' ద్వారా 5 వేల కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తాం. 40 ఏళ్ల లోపు వారికి రుణాలు ఇచ్చి ఆర్థికంగా నిలబడేలా చేస్తాం. రాహుల్ గాంధీ యువత, నిరుద్యోగ సమస్యలపై స్పందించి ఈ మ్యానిఫెస్టో రూపొందించారు".

"ఏపీలో లక్షల మందికి ఉద్యోగాలు లేవు. డిగ్రీ ఉన్నా పది వేల లోపు జీతాలకు పని చేసుకుంటున్నారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ అని హామీ ఇచ్చి జగన్ అన్న అధికారంలోకి వచ్చారు. ఆనాడు చంద్రబాబును తిట్టిన జగనన్న ఈ ఐదేళ్లల్లో ఏంచేశారో ప్రజలుకు చెప్పాలి. కనీసం 2 శాతం కూడా ప్రభుత్వం శాఖల్లో ఉద్యోగాలు భర్తీ చేయలేదు. మెగా డీఎస్సీ పేరుతో 23 వేల ఉద్యోగాలు అని చెప్పారు. నేడు 6 వేల ఉద్యోగాలతో దగా డీఎస్సీ విడుదల చేశారు. ఎన్నికలకు 2 నెలల ముందు నోటీపికేషనా?. ఇదేనా యువతపై జగనన్నకి ఉన్న చిత్తశుద్ధి?. ఐదేళ్లుగా ఏం చేస్తున్నారు. గుడ్డి గుర్రానికి పళ్లు తోమారా? నాడు చంద్రబాబు ఏడు వేల ఉద్యోగాలు ఇస్తే సిగ్గులేదా అన్నారు. మరి మోసం చేసిన జగన్ను ఏమని పిలవాలిర్ఖు? అనాలి?. మేము ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే అరెస్టు చేశారు. కేసులు పెట్టారు. బీజేపీకి, వైసీపీకి అసలు తేడా ఏముంది?. ఏపీలో బీజేపీకి బీ పార్టీగా వైసీపీ ఉంది. బీజేపీకి వారసులు అని జగన్ నిరూపించుకున్నారు. ఈ మోసాలను మేము ప్రజలకు వివరిస్తాం" అని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు.

గురుకుల టీచర్ల రిక్రూట్మెంట్లలో అవకతవకలు

-4000 మందికి అన్యాయం.. సరిదిద్దకపోతే యుద్ధమే -జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హెచ్చరిక

హైదరాబాద్ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇటీవల నియమించిన ఎస్సీ/ఎస్టీ/బీసీ గురుకుల సొసైటీ టీచర్ల నియమకాలలో తీవ్ర గందరగోళం -అక్రమాలు జరిగాయి. దీంతో 4వేల మందికి ఉద్యోగాలు రాకుండా పోయాయని వెంటనీ వాటిని సరిదిద్దాలి లేని యడల నిరుద్యోగుల యుద్ధం తప్పదని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ఆదివారం విద్యానగర్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గత నెల రోజులుగా రాష్ట్రంలో ఉత్కంఠ గా మారిన గురుకుల నియమకాలను తీవ్ర గందరగోళం జరిగింది అక్రమాలు జరిగాయి. పోస్టులను అవరోహణ క్రమంలో నింపకుండా బోర్డు వారు ఇష్టానుసారంగా, ఉద్దేపూర్వకంగా బ్యాక్ లాక్ పోస్టులు మిగిలే విధంగా భర్తీ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఈ నియామక ప్రక్రియలలో 3000 పైగా చిలుకు పోస్టులను ఉద్దేశ్య పూర్వకంగా మిగిల్చి గందరగోళం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్కొకరికి నాలుగు పోస్టులు వచ్చాయి. ఆఒ ? ఏఒ-ఖఉ ? ఒఉ ఈ నాలుగు పోస్టులలో ఆఒ జాయిన్ అవుతారు మిగిలిన మూడు పోస్టులు బాక్ లాగ్ గా మిగులుతాయి. ఇది లోప భూయిష్టమైన విదానం. సివిల్స్ ఒకే పరీక్ష జరిపి పోస్టుకు ఎంపిక జేస్తారు. కానీ అధికారులు లోప భూయిష్టమైన విదానాలు అవలభించి 4వేలకు పైగా బ్యాక్ లాగ్ పోస్టులు మిగిల్చారు. అయితే నోటిఫికేషన్ ప్రకటించేటప్పుడు అప్పటి గురుకుల బోర్డు కార్యదర్శి అవరోహణ క్రమంలో పోస్టులను నింపుతామని ప్రకటించడం జరిగింది. కానీ ఇప్పుడు అందుకు విరుద్ధంగా భర్తీ ప్రక్రియను చేపట్టడం జరుగుతుంది. అత్యున్నత స్థాయి (ఆఒ) నుండి పోస్టులను కింది స్థాయి వరకు పోస్టులను భర్తీ చేసినట్లయితే 9210 పోస్టులను బ్యాక్ లాగ్ లేకుండా భర్తీ చేయవచ్చు. అత్యున్నత పోస్టులకు ఎంపికైన వ్యక్తి నుండి రిలింక్యాష్ ఆప్షన్ తీసుకొని తర్వాత మెరిట్ ఉన్న అభ్యర్థికి క్రింది స్థాయి పోస్టు గతంలో కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పుడు రిలింక్యాష్ విధానాన్ని పునరుద్దించి ఒక్క పోస్టు కూడా బ్యాక్ లాక్ లేకుండా నింపాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం అధ్యక్షులు, నిరుద్యోగ జేఏసి ఛైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో కోతులారం కృష్ణ యాదవ్, సైదులు గౌడ్, అనంతయ్య, అస్మా, రమేష్, మనోహర్ , శ్రీను, మహేందర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న

- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు

-శ్రీ శైవ క్షేత్ర ప్రాంగణంలో మహా అన్నదాన ప్రసాద వితరణం

హైదరాబాద్ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఎన్ని దానాలు చేసినప్పటికీ, ఆకలిని తీర్చే అన్నదానమే గొప్పదని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు. అన్నారు ఎంత విలాసవంతంగా జీవించినప్పటికీ పదుగురి ఆకలి తీర్చడంలో పొందే ఆత్మసంతృప్తి మరువలేని దన్నారు ఆదివారం నాడు కొత్తపేట రామకృష్ణా పురం లోని శ్రీ శైవ క్షేత్ర ప్రాంగ ణంలో, మహాశివరాత్రి అనంతర తొలి అమావాస్య సందర్భంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు లాంఛనంగా ప్రారంభించారు. భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులకు, నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను విజయవంతంగా చేశారు. అంతకుముందు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావుచే అర్చక స్వాములు, వేద పండితులు శైవ క్షేత్ర ప్రాంగణంలోకొలువై ఉన్న పంచలింగాలకు, పంచామృతాలచే అభిషేకాన్ని గావింపజేశారు. వేద మంత్రోచ్చరణ లతో ఆ ప్రాంగణమంతా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చేశాయి. ఈ సందర్భంగా శైవ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు కోటేశ్వరరావు ,వనిత శక్తి అధ్యక్షురాలు హైమ ప్రతినిధులు, అతిధులు తేలుగుంట్ల రమేష్ గుప్త, నీతారాం,మల్లేష్ యాదవ్,ఎల్.వీ.కుమార్,పలబట్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల దాహార్తికి చర్యలు తీసుకోవాలి

-కార్యాలయాల్లో విధిగా నీటి తొట్లు ఏర్పాటుకు చర్యలుతీసుకోవాలి

-ప్రభుత్వానికి, రాజకీయ పార్టీలకు, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి

హైదరాబాద్ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);; పర్యావరణ సమతుల్యతలో కీలక భూమిక పోషించే పశుపక్ష్యాదులు, వన్యప్రాణులు వేసవి భారిన పడకుండా తగినంత మేర నీటి సదుపాయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు రాజకీయ పార్టీలు కూడా చొరవ తీసుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ డిమాండ్ చేసింది. మార్చి నెల దాటకుండానే బెంగుళూరు లాంటి పట్టణాలు నీటి కష్టాలకు గురవుతున్నాయనే వార్తలు, తెలంగాణ రాష్ట్రంలోని అడవుల్లో నీరులేక వన్యప్రాణులు అలమటిస్తున్నాయనే ప్రధాన పత్రికల కథనాల నేపథ్యంలో తక్షణమే మూగ జీవాల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య ఆదివారం విలేకరుల సమావేశంలో హెచ్చరిం చారు. తక్షణమే ప్రభుత్వ కార్యాల యాలు, అడవుల్లో ఏర్పాటుకు ప్రభుత్వాలు.., పార్టీల కార్యాలయాల్లో ఏర్పా టుకు రాజకీయ పార్టీలు యుద్ధప్రా తిపదికన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఓట్లు, ఎన్నికల గురి ంచే కాకుండా సామాజిక బాధ్యతగా మూగ జీవాల పట్ల బాధ్యత నిరూపించుకునే సమయం ఇదేనని రంగయ్య గుర్తు చేశారు. కార్యాల యాల భవనాల పైన, ఆవరణల్లో నీటి సౌలభ్యం ఏర్పాటు చేసిన వైనాన్ని సోషల్ మీడియా, మీడియా ద్వారా స్ఫూర్తిదాయకంగా ఉండేలా ప్రజలకు తెలియజేయాలని వారిని కోరారు. ప్రజలు కూడా పక్షులు, కుక్కలకు ఉపయోగపడేలా ఇళ్ళవద్ద చిన్న చిన్న నీటి తొట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు

మరో 24 తీపి వార్త అందుకోబోతున్న మహిళలు

హైదరాబాద్ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఈ నెల 12 దాకా ఆగితే చాలు?మహిళలు మహాలక్ష్ములవు తారంటున్నారు సీఎం రేవంత్ రెడ్డి ఇంతకీ రేవంత్ చెప్పబోయే ఆ స్వీట్ న్యూస్ ఏంటంటే...55 ఏళ్ల లోపు మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందించే పథకం అమలుకు కాంగ్రెస్ సర్కార్ కసరత్తు చేస్తోంది. తమ ఆరు గ్యారంటీల్లో ఒకటైన ఈ మహాలక్ష్మి పథకానికి సంబంధించి, విధి విధానాల రూపకల్పనకు ప్రభుత్వం నడుం బిగించింది. దీనిలో భాగంగా ఈ నెల 12న సచివాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. మహిళలకు నెలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం అందించే పథకంతో పాటు కొత్త రేషన్ కార్డులు జారీ చేసే అంశంపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. ఇక దీంతో పాటు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల్ అభ్యర్థులను పునఃపరిశీలించి మరోసారి గవర్నర్ కు సిఫారసు చేయనుంది కేబినెట్. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మహిళా స్వయం సహాయక సంఘాలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు అందిస్తామని సీఎం చెప్పారు. అన్ని విద్యుత్ సబ్ స్టేషన్‌లలో సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేలా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తామన్నారు ముఖ్యమంత్రి.ఇప్పుడు మీరు లక్షాధికారులే.. ఇందిరమ్మ రాజ్యంలో మీరు కోటీశ్వరులయ్యేలా చేస్తాం అంటూ మహిళలను ఉద్దేశించి అన్నారు రేవంత్. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను ఆడబిడ్డల పేరు మీదే ఇవ్వాలనుకుంటున్నామన్నారు ఆయన. ఇక ఈ నెల 12వ తేదీ సాయంత్రం పరేడ్ గ్రౌండ్‌లో లక్ష మంది మహిళలతో కార్యక్రమం నిర్వహించబోతున్నామన్నారు సీఎం. ఈ కార్యక్రమంతో సమాజానికి మహిళా శక్తిని చాటుదామన్నారు ముఖ్యమంత్రి.తమ 90 రోజుల పాలనలో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు రేవంత్. మహిళలకు ఉద్యోగాలు ఇవ్వలేదు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపిస్తున్నారని, అయితే 30 వేల ఉద్యోగాల్లో 43 శాతం మహిళలకే ఇచ్చామన్నారు సీఎం. తమది ప్రజాస్వామ్య ప్రభుత్వమన్న రేవంత్.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి అయినా ఉన్నారా అంటూ కవితను ప్రశ్నించారు.

రైల్వే ప్రాజెక్టులకు మోక్షం ..జాతికి అంకితం చేయనున్న ప్రధాని

అమరావతి, మార్చి 9:దేశవ్యాప్తంగా రూ. 85,000 కోట్ల విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులను ప్రధాని నరేంద్రమోదీ ఈనెల 12న జాతికి అంకితం చేయనున్నారని, వర్చువల్ ద్వారా పలు రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 133 ఓఎస్ఓపీ స్టాల్స్, 3 గతి శక్తి -టె-ర్మినల్స్, 7 గూడ్‌షెడ్‌లు, 1 జన ఔషధి కేంద్రం, 2 రైల్ కోచ్ రెస్టారెంట్‌లు, 12 విభాగాలు డబ్లింగ్/ మూడోలైన్, బైపాస్ ప్రాజెక్ట్‌లు, సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య 2వ వందే భారత్‌ను జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు.

విజయవాడ బైపాస్.. లైన్...

భారతీయ రైల్వేలు వాటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి నిబద్ధతతో ఉన్నాయని అన్నారు. విజయవాడ డివిజన్ పరిధిలోని తణుకు, బిక్కవోలు, ఏలూరులో అప్‌గ్రేడ్ చేసిన 3 గూడ్‌షెడ్లు, గూడూరు-బిట్రగుంట మూడో లైన్‌తో పాటు- 67 ఓఎన్ఓపీ స్టాల్స్, బిట్రగుంట-కరవాడి-చీరాల మూడో లైన్, విజయవాడ బైపాస్ లైన్‌ను ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. రైల్ లైన్ ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ వ్యయం రూ.3246 కోట్లని అధికారులు తెలిపారు. సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య 2వ వందే భారత్‌ను ప్రవేశపెట్టడం అత్యంత ప్రాముఖ్యమని తెలిపారు. ఆక్యుపెన్సీ రేటు 120 కంటే ఎక్కువగా ఉం టోందని, తగ్గిన ప్రయాణ సమయం, సమయపాలన, అనుకూలత వంటి అంశాల కారణంగా యువత ముఖ్యంగా టెక్కీలు వందేభారత్ ప్రయాణానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

విజయవాడ డివిజన్లో నాలుగో వందేభారత్..

కొత్తగా ప్రవేశపెట్టి న వందే భారత్ రైలు విజయవాడ డివిజన్‌లో నాలుగోదని తెలిపారు. విశాఖపట్నం-విజయవాడ-సికింద్రాబాద్ సెక్షన్‌లోని అత్యంత రద్దీగా ఉండే సెక్షన్‌లో ప్రయాణికులకు ఇది అత్యంత ఉపయోగకరంగా ఉండనుంది. దేశమంతటా సరుకు రవాణా కార్యకలాపాలను ప్రోత్సహించే లక్ష్యంతో భారతీయ రైల్వేలో గూడ్స్‌షెడ్‌ల పెంపుదల అవశ్యకతను గుర్తించినట్లు డీఆర్ఎం తెలిపారు. విజయవాడ డివిజన్‌లో 15 గుడ్‌షెడ్‌ల అప్‌గ్రేడేషన్ కోసం ఇటీ-వల రైల్వే మంత్రిత్వ శాఖ రూ.150 కోట్లకు ఆమోదం తెలిపిందన్నారు. తాడేపల్లిగూడెం, బయ్యారం, బిక్కవోలు, ద్వారపూడి, పడుగుపాడు, సామర్లకోట, కృష్ణా కెనాల్, ఏలూరు, గుడివాడ, తెనాలి, నిడదవోలు, పాలకొల్లు, ఆకివీడు, తణుకు త దితర చోట్ల ఈ గూడ్‌షెడ్లు పెంచినట్లు తెలిపారు.

డీఎస్సీ ఎస్సీ అభ్యర్థులకు 2 నెలలపాటు ఉచిత కోచింగ్

హైదరాబాద్, మార్చి 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): తెలంగాణ సర్కార్ తాజాగా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ (టీచర్ రిక్రూట్ మెంట్ టెస్ట్) నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే.ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ కూడా ప్రారంభమైంది. డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు హైదరాబాద్‌లోని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ శనివారం (మార్చి9న) దరఖాస్తులు కోరుతున్నట్లు ఓ ప్రకటనలో తెలియజేసింది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మార్చి 12 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. మార్చి 26వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు.ఈ మేరకు ప్రభుత్వ డైట్, బీ,ఎడ్‌కాలేజీలు ఉన్న కేంద్రాలతో పాటు ఎంపిక చేసిన ఇతర కాలేజీతో కలిపి మొత్తం 16 ప్రాంతాల్లో డీఎస్సీ ఉచిత కోచింగ్‌కు ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి కేంద్రంలో 100 మందికి చొప్పున ఉచిత కోచింగ్ ఇస్తారు. అయితే అభ్యర్థులు డైట్ (ఆఎఇ) లేదా టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్)లో తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలి. పూర్తి వివరాలు మార్చి 11 నుంచి వెబ్ సైట్ లో అందుబాటులో ఉంటాయి. 2024 ఏప్రిల్15న కోచింగ్ ప్రారంభమవుతుంది. అప్పటి నుంచి 2024, జూన్ 14 వరకూ అంటే రెండు నెలలపాటు కోచింగ్ ఇవ్వనున్నారు. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఉచిత కోచింగ్‌కు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

ఏప్రిల్ 2 వరకు తెలంగాణ డీఎస్సీ 2024 దరఖాస్తుల స్వీకరణ

కాగా మొత్తం 11,062 టీచర్ ఉద్యోగాల్లో.. 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, భాషా పండితులు పోస్టులు 727, పీఈటీ పోస్టులు 182, ఎస్జీటీ పోస్టులు 6508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 220, ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్) పోస్టులు 796 వరకు ఉన్నాయి. మార్చి 4వ తేదీ నుంచి డీఎస్సీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభంకాగా.. ఏప్రిల్ 2వ తేదీని చివరి తేదీగా నిర్ణయించారు. గతంలో డీఎస్సీ దరఖాస్తు చేసుకున్న వారు తాజా నియామకాలకు మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదని విద్యాశాఖ ఇప్పటికే స్పష్టం చేసింది. ఇతర అప్‌డేట్స్ కోసం అధికారిక వెబ్‌సైట్ చెక్ చేసుకోవచ్చు.

దివ్యాస్త్రం అగ్ని-5 క్షిపణి పరీక్షపై.. చైనా నౌకల నిఘా

న్యూఢిల్లీ, మార్చి 11: స్వదేశీ సాంకేతికతతో భారత్ అభివృద్ధి చేసిన దివ్యాస్త్రం అగ్ని-5 క్షిపణి తొలి పరీక్ష విజయవంతమైంది. భారత రక్షణ పరిశోధనా సంస్థ (డీఆర్డీవో) మిషన్ దివ్యాస్త్ర పేరుతో ఈ ప్రయోగాన్నిన నౌక భారత్‌కు సమీపంలోని సోమవారం చేపట్టింది. మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటెడ్ రీ-ఎంట్రీ వెహికల్ (ఎంఐఆర్వీ) సాంకేతికతతో ఏకకాలంలో బహుళ లక్ష్యాలను ఛేదించిన అగ్ని-5 క్షిపణిని ఒడిశా తీరం నుంచి లాంచ్ చేసింది. ఐదు వేల కిలోమీటర్ల దూరానికి పైగా ఉన్న లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం అగ్ని-5కు ఉన్నట్లు భారత్ పేర్కొంది. కాగా, అగ్ని-5 క్షిపణి తొలి పరీక్షపై నిఘా నౌకలతో చైనా కన్నేసింది. క్షిపణి పరీక్ష కోసం భారత్ మార్చి 7న హెచ్చరిక జారీ చేసింది. ఆ వెంటనే చైనాకు చెందిన పరిశోధ నా నౌక భారత్‌కు సమీపంలోని అంతర్జాతీయ సముద్ర జలాల్లో తిష్ట వేసింది. విశాఖపట్నం తీరానికి 260 నాటికల్ మైళ్ల కంటే తక్కువ (సుమారు 480 కిలో మీటర్ల) దూరంలో నిఘా నౌక జియాన్ యాంగ్ హాంగ్ 01ను చైనా మోహరించింది. ఈ నౌక మార్చి 6న మలక్కా జలసంధిలోకి ప్రవేశించింది. మార్చి 8న గ్రేట్ నికోబార్ ద్వీపం, భారత ద్వీపకల్పం మధ్య కనిపించింది.మరోవైపు 2016లో చైనా అందుబాటులోకి తెచ్చిన జియాన్ యాంగ్ హాంగ్ 01 నిఘా నౌక సుమారు 100 మీటర్ల పొడవు ఉంటుంది. 15,000 నాటికల్ మైళ్ల పరిధి, 10,000 మీటర్ల లోతు వరకు అన్వేషించే రిమోట్ సెన్సింగ్ పరికరాలు కలిగి ఉంది. అలాగే ఉపరితల ధ్వని సంతకాలను గుర్తించే సెన్సార్లు కూడా ఇందులో ఉన్నాయి. చైనాకు చెందిన ఇలాంటి మరో నిఘా నౌక జియాంగ్ యాంగ్ హాంగ్ 03 ప్రస్తుతం శ్రీలంక తీరంలో ఉంది. గత నెలలో ఇది మాల్దీవులలో మోహరించింది.

సోనియా ఆధ్వర్యంలో బీసీలకు మోసం జరిగింది: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మార్చి 11:సోని యాగాంధీ ఆధ్వర్యంలో బీసీలకు భయంకరమైన మోసం జరిగిందని భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బీసీల హక్కుల సాధనకై నల్లగొండలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ? 1931లో భారతదేశంలో బ్రిటిష్ వారి ఆధ్వర్యంలో కుల గణన చేశారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక మాములుగా జనాభా లెక్కలు తీయలేదు అన్నారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేయడం జరిగిందన్నారు. అనేక మంది మేధావులకు, బీసీలకు న్యాయం జరగాలన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు కుల గణన చేయలేదన్నారు. కులగణన పేరున 2006లో ఖర్చు పెట్టిన 4500 కోట్ల వృధా అయ్యాయన్నారు.

బీసీలు అందరూ కూడా మనమెంతో మనకంత అనే నినాదంతో ముందుకు వెళ్ళాలన్నారు. మన బీసీలు ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకొని రావాలని తెలిపారు. మొదటగా పూలే విగ్రహం అసెంబ్లీలో పెట్టాలని, భారత జాగృతి ఆధ్వర్యంలో కోరుతున్నామన్నారు. 48 గంటల దీక్ష చేసి అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం పెట్టేలా చేశామన్నారు. పార్లమెంట్ లో పూలే విగ్రహం ఉన్నది మరి అసెంబ్లీలో ఎందుకు పెట్టారని అడిగారు. చట్టం చేసి కులగణన చేయాలన్నారు. తెలంగాణ అసెంబ్లీలో చేసిన తీర్మానం తూతూ మంత్రంగా చేశారు. కుల గణన చేసి లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్లాలన్నారు. బీసీ సబ్ ప్లాన్ చేయాలన్నారు. తొలి బడ్జెట్‌లో ఎంబీసీలకు స్థానం లేదన్నారు.

అన్ని జిల్లాల్లో బీసీలతో తాము రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామన్నారు. పూలే జయంతికి ఇంకా ఒక నెల మాత్రమే మిగిలి ఉందన్నారు. ఉద్యమ కార్యాచరణతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు జూలూరి గౌరీశంకర్, నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, షీప్, గోట్స్ కమిషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాల్ రాజ్ యాదవ్, రాజారామ్ యాదవ్, గట్టు రాం చందర్ రావు అలాగే నల్లగొండకు చెందిన బీసీ సంఘాల నాయకులు బోనగిరి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

-ఇంటర్మీడియట్ విద్యాధికారి- సత్యనారాయణ

మెదక్, మార్చి 11:(నేటినిజం ప్రతినిధి):ఈరోజు జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర భౌతిక శాస్త్రం-ఎ,అర్ధశాస్త్రం-ఎపరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో6913గాను 6491 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 631 గాను 575 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లాలో ఈ రోజు హాజరు శాతం 94 % గా నమోదైంది. ఈ సంవత్సరం కూడా నిమిషం నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా

కబడ్డీ పోటీల్లో కూతకు వెళ్లి కాలు జారిపడ్డ మంత్రి పొన్నం

హుస్నాబాద్ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడలు చక్కగా ఉపయోగపడుతాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో మంత్రి పొన్నం పాల్గొన్నారు. క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడారు. ఈ క్రమంలో కూతకు వెళ్లిన ఆయన కాలుజారిపడ్డారు. దీంతో అక్కడే ఉన్నవారు మంత్రిని పైకిలేపారు. ఆయనకు ఎలాంటి గాయం కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఆ తర్వాత కూడా మంత్రి హుషారుగా కబడ్డీ ఆడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. చిన్నతనంలో తానుకూడా కబడ్డీ ఆడేవాడినని చెప్పారు. అందుకే క్రీడాకారులను ఉత్సాహ పరిచేందుకు పోటీలకు వచ్చానని చెప్పారు. నిర్వాహకులను అభినందించారు.

18 నుంచి టెన్త్ ఎగ్జామ్స్.. పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

అమరావతి, మార్చి 11:ఏపీలో ఈ నెల 18 నుంచి 30 వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరుగనున్నాయి. ఇందుకోసం విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు మండలస్థాయి అధికారులను సిద్ధం చేశారు. విద్యార్థులకు పరీక్షలలో ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎప్పటికపుడు అప్రమత్తం చేస్తున్నారు. 7 రోజులు ప్రధాన సబ్జెక్టులు, 2 రోజులు ఓఎస్ఎస్సీ వృత్తి సంబంధిత సబ్జెక్టులలో తొమ్మిది రోజులపాటు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

3, 473 పరీక్షా కేంద్రాలు..

రాష్ట్రవ్యాప్తంగా 6,23,092 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా వారిలో బాలురు 3,17,939 మంది, బాలికలు 3,05,153 మంది ఉన్నారు. వీరితో పాటు రీ అప్పీయర్ విద్యార్థులు 1,02,528 మంది, ఓఎస్ఎస్సీ అభ్యర్థులు 1,562 మంది ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3, 473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు- చేశారు.

ప్రత్యేక బృందాలు..

పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశారు. సమస్యాత్మక పరీక్షా కేంద్రాలను గుర్తించి డీఈవోలు అవసరమైన చోట సిట్టింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేస్తున్నారు. 682 సిట్టింగ్ స్క్వాడ్లు, 156 ఫ్లయింగ్ స్క్వాడ్లను సిద్ధం చేశారు. 130 కి పైగా పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. అన్ని పరీక్షలకు ప్రత్యేకమైన క్యూఆర్ కోడెడ్ ప్రశ్న పత్రాలు అందించనున్నారు.

కంట్రోల్ రూం..

డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ (ఎస్ఎస్సీ బోర్డ్), విజయవాడలో 0866-2974540 ఫోన్ నంబర్ తో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ఇది మార్చి1 నుంచి 30 వరకు అందుబాటులో ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా స్థాయి కంట్రోల్ రూములు డీఈఓల నుంచి 24 గంటల పాటు పనిచేస్తాయి. పరీక్షల అనంతరం స్పాట్ వాల్యుయేషన్ క్యాంపులు 31 నుండి 08వ తేదీ వరకు ఉమ్మడి 26 జిల్లా ప్రధాన కార్యాలయాలలో ఎంపి క చేసిన వేదికలలో నిర్వహించనున్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం

విద్యార్థులు, పరీక్ష సిబ్బంది పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లేందుకు అనుమతి లేదు. అన్ని ప్రశ్నాపత్రాల నిల్వ, సరఫరా కేంద్రాలు, పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్? బందోబస్తు ఏర్పాటు చేస్తునారు. పరీక్షా కేంద్రాలను సందర్శించడానికి మొబైల్ పోలీస్ స్క్వాడ్ల ను నియమించాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మెడికల్ కిట్లతో కూడిన ఏఎన్ఎం లను నియమించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్లందరూ అవసరమైనప్పుడు రెవెన్యూ, పోలీస్, పోస్టల్, ఏపీఎస్ఆంటీపీ, ఏపీట్రాన్స్‌కో, మెడికల్, హెల్త్, ఏదైనా ఇతర శాఖల జిల్లా స్థాయిలోని ఇతర విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్లను ఏపీఎస్ఆర్టీసీ బస్‌లలో చూపిస్తే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం హామీని నెరవేర్చాలి- ధన్ పాల్

నిజామాబాద్, మార్చి 11: నిరుపేద ఆడబిడ్డల కళ్యాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానన్న హామీ నెరవేర్చాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఆడబిడ్డలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. సోమవారం ఇందూర్ పట్టణం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి, వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష నూటపదహారు రూపాయలు పంపిణీ చేస్తుందని.. ఈ చెక్కు లు జారీ చేయడంలో జాప్యం జరుగుతుందని వాపోయారు.

రాష్ట్ర ప్రభుత్వం అర్జీ పెట్టుకున్న అర్హులందరికీ వీలైనంత త్వరగా చెక్కులు విడుదల చేయాలని సూచించారు. అలాగే నగరంలో అర్హులైన 895 మందికి చెక్కులు పంపిణీ చేశామన్నారు. అందులో కల్యాణ లక్ష్మి 211, షాదీ ముబారక్ 684 పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం అర్హులైన వారికీ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నేతలు

ఖమ్మం, మార్చి 11:(నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వర్లు అలియాస్ (పెద్ద జీడెయ్య) గృహప్రవేశ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, పొట్లపల్లి శేషగిరిరావు, కొనకంచి మోసే, పోట్లపల్లి హుస్సేన్, నల్లమోతు లక్ష్మయ్య, గుణగంటి లక్ష్మీనారాయణ, బొమ్మగాని వెంకటేశ్వర్లు, పెరిక రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ డీఎస్సీ 2024 పరీక్ష వాయిదా..

-కొత్త తేదీలను ప్రకటించిన సర్కార్!

-మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు డీఎస్సీ పరీక్షలు

కొత్త షెడ్యూలు

అమరావతి, మార్చి 11: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్‌టీ-డీఎస్సీ)ల షెడ్యూల్‌ను మార్చాలంటూ హైకోర్టు ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయుల నియామకం కోసం నిర్వహిస్తున్న డీఎస్సీ 2024 పరీక్షలపై ఏపీ సర్కార్ ఎట్టకేలకు వెనకడుగు వేసింది. ఈ మేరకు డీఎస్సీ పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం మార్చింది. కొత్త తేదీల ప్రకారం మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు ఉపాధ్యాయనియమాక పరీక్షలు (డీఎస్సీ) నిర్వహించేలా కొత్త షెడ్యూలును రూపొందించినట్లు పాఠశాల విద్య కమిషనర్ సురేష్‌కుమార్ శనివారం (మార్చి 9) రాత్రి ఓ ప్రకటనలో తెలిపారు. కాగా మొత్తం 6,100 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. డీఎస్సీ నోటిఫికేషన్‌తో పాటు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ కూడా సర్కార్ విడుదల చేసింది. ఇప్పటికే టెట్ పరీక్షలు పూర్తికాగా ఫలితాలు వెల్లడించవల్సి ఉంది.

గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు మార్చి15 నుంచి ఉపాధ్యాయ నియామకం కోసం డీఎస్సీ పరీక్షలు ప్రారంభం కావల్సి ఉంది. అయితే టెట్ పరీక్షకు, డీఎస్సీ పరీక్షకు కనీసం నాలుగు వారాల సమయం కావాలని శ్రీకాకుళం జిల్లాకు చెందిన పెద్దిరాజు, మరో నలుగురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. టెట్ ముగిసిన వెంటనే డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రిపరేషన్‌కు అభ్యర్థులకు తగిన సమయంలేదని పిటిషనర్లు తెలిపారు. ఈ పిటీషన్లను విచారించిన కోర్టు ఆ మేరకు టెట్, డీఎస్సీ మధ్య నాలుగు వారాలు గడువు ఉండేలా పరీక్షల షెడ్యూల్ చేయాలని మార్చి 4న ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో డీఎస్సీ పరీక్ష షెడ్యూల్లో మార్పులుచేస్తూ నూతన షెడ్యూల్ రూపొందించినట్లు సురేష్‌కుమార్ వెల్లడించారు. ఏప్రిల్‌లో జేఈఈ తదితర ఎంట్రన్స్ పరీక్షలు ఉండటంతో పరీక్ష కేంద్రాలు అందుబాటులో ఉండవలని, అందువల్లనే మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకూ డీఎస్సీ పరీక్షలు నిర్వహించేలా షెడ్యూలు రూపొందించినట్లు తెలిపారు. ఇతర పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చునని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తెలిపారు.

డీఎస్సీ 2024 కొత్త షెడ్యూల్ ఇదే..

-మార్చి 20 నుంచి అభ్యర్థులు ఎగ్జాం సెంటర్లు ఎంచుకోవడానికి వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలి.

-మార్చి 25 నుంచి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలి.

రోజుకు రెండు సెషన్ల చొప్పున మార్చి 30 నుంచి ఏప్రిల్ 3 వరకూ మొత్తం 10 సెషన్లలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) పరీక్ష నిర్వహిస్తారు.

-టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపల్ పోస్టులకు ఏప్రిల్ 7న ప్రాథమిక పరీక్ష అయిన ఇంగ్లీష్ ప్రొఫీషియన్సీ టెస్టు ఉంటుంది.

-స్కూల్ అసిస్టెంట్, టీజీటీ, పీజిటి, ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ పరీక్షలను ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 30 వరకు నిర్వహిస్తారు.

డీప్‌ఫేక్ బారిన పడ్డ యుపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

లక్నో మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);డీప్‌ఫేక్ వీడియోస్ ఈ పదం ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. కృత్రిమ మేధ ను ఉపయోగించి సృష్టిస్తున్న ఇలాంటి వీడియోలపై ప్రముఖుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. సమాజానికి ముప్పుగా మారుతున్న ఇలాంటి వీడియోలు, ఫొటోల కట్టడికి కేంద్రం చర్యలు చేపట్టింది. అయినా ఎలాంటి ప్రయోజనం లేదు. కొందరు విచ్చలవిడిగా ఏఐని ఉపయోగించి ప్రముఖుల వీడియోలను యథేచ్ఛగా మార్ఫింగ్ చేస్తున్నారు. ఇప్పటికే పలువురు సినీ సెలబ్రిటీలు, రాజకీయనేతల మార్ఫింగ్ వీడియోలు నెట్టింట వైరల్ అయ్యాయి. తాజాగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ డీప్‌ఫేక్ బారిన పడ్డారు. డయాబెటిస్ ఔషధానికి యోగి ప్రచారం చేస్తున్నట్లు ఉన్న ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ ఘటనపై సైబర్ క్రైం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఐపీ అడ్రెస్ ఆధారంగా వీడియో సృష్టించిన వారిని గుర్తించే పనిలో పడ్డారు. కాగా, ఇప్పటికే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ నటులు రష్మిక మందన్న, కత్రినా కైఫ్, కాజోల్, ఆలియా భట్ వంటి తదితర స్టార్ నటులకు చెందిన నకిలీ వీడియోలు వైరల్ అయిన విషయం తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్‌లోని వజ్రకరూర్ క్యాంప్‌లో కడప సూపర్‌గ్రూప్‌కు చెందిన ప్రతినిధి స్ట్రాటిగ్రాఫిక్ కాలమ్

న్యూఢిల్లీ, మార్చి 11:జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, స్టేట్ యూనిట్: ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా, వజ్రకరూర్ డైమండ్ ప్రాసెసింగ్ క్యాంప్‌లో కడప సూపర్‌గ్రూప్‌కు చెందిన ఒక ప్రతినిధి స్ట్రాటిగ్రాఫిక్ కాలమ్‌ను ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసింది. రాజ: ఆంధ్రప్రదేశ్‌లోని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ రా. ఔ. మహాపాత్రోతో పాటు దక్షిణ ప్రాంత ంఆఉ ఉ ఊనీఆ, ఊఎ, శ్రీ అష్ట వెంకటేశ్వరరావు దీనిని ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమం 10 మార్చి 2024న జరిగింది.

స్ట్రాటిగ్రాఫిక్ కాలమ్, నిశితంగా రూపొందించబడింది మరియు క్యూరేటెడ్, భారతదేశంలో రెండవ అతిపెద్ద ప్రొటెరోజోయిక్ బేసిన్ అయిన కడపా బేసిన్ యొక్క భౌగోళిక చరిత్ర మరియు పరిణామానికి గొప్ప సాక్ష్యంగా నిలుస్తుంది. వజ్రకరూర్ క్యాంప్‌లో ప్రాతినిధ్య స్ట్రాటిగ్రాఫిక్ కాలమ్‌ను ఆవిష్కరించడం ఊఎ, రాజ: ఆంధ్రప్రదేశ్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. కింబర్‌లైట్‌లు మరియు లాంప్‌రోయిట్‌ల ప్రదర్శనలతో పాటు, కడప బేసిన్‌లోని ఈ స్ట్రాటిగ్రాఫిక్ కాలమ్ భూమి యొక్క క్రస్ట్‌లోని ఈ విభాగం యొక్క భౌగోళిక గతానికి సంబంధించిన విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది.

ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ అపూర్వా బెనర్జీ, రాకేష్ కుమార్ గుప్తా, తరుణ్ కోలే, డైరెక్టర్లు, శ్రీపాద బాల్ మరియు సుమన మండల్, జియాలజిస్టులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం అసిస్ట్ జియాలజిస్ట్ పి హరి కృష్ణ పాల్గొన్నారు. ఇతర హాజరైన వారిలో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు ఈ భౌగోళిక కళాఖండం యొక్క ఆవిష్కరణను చూసే ప్రత్యేకతను కలిగి ఉన్నారు.

ఈ కార్యక్రమానికి ప్రముఖులందరినీ స్వాగతించడంతో, డైరెక్టర్ డాక్టర్ అపూర్వా బెనర్జీ, ంఆఉ ఉ ఊనీఆ, ఊఎ, శ్రీ అష్ట వెంకటేశ్వరరావు స్ట్రాటిగ్రాఫిక్ కాలమ్‌ను ఆవిష్కరించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. శ్రీ రా. ఔ. మహాపాత్రో, ఆఎ. డైరెక్టర్ జనరల్, రాజ: ఆంధ్రప్రదేశ్ భూగర్భ శాస్త్రంలో కడప సూపర్‌గ్రూప్ యొక్క ప్రాముఖ్యత గురించి ఆంధ్రప్రదేశ్ సభకు తెలియజేసింది. శ్రీ అష్ట వెంకటేశ్వరరావు, ంఆఉ ఉ ఊనీఆ, ఊఎ, శ్రీ పి హరి కృష్ణ ఆంధ్ర పరదేశ్‌లోని వజ్రాల అన్వేషణ చరిత్ర మరియు వజ్రకరూర్ క్యాంప్ చరిత్ర గురించి వివరించారు. శ్రీ తరుణ్ కోలే, డైరెక్టర్, రాజ: ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి, ఇతర ప్రముఖులు, పత్రికా ప్రతినిధులకు మరియు ఇతరులకు ఆంధ్రప్రదేశ్ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్‌ను కూడా శ్రీ సిహెచ్ వెంకటేశ్వరరావు, ంఆఉ ఉ ఊనీఆ, ఊఎ, శ్రీ అష్ట వెంకటేశ్వరరావు, ంఆఉ ఉ ఊనీఆ, ఊఎ, రాఖీ మరియు శ్రీ రా. ఔ. మహాపాత్రో, ఆఎ. డైరెక్టర్ జనరల్, రాజ: వజ్రరూర్ క్యాంపులో ఆంధ్రప్రదేశ్.

వజ్రకరూర్ క్యాంప్‌లో కడప సూపర్‌గ్రూప్‌కు చెందిన ప్రతినిధి స్ట్రాటిగ్రాఫిక్ కాలమ్‌ను ఏర్పాటు చేయడం, భౌగోళిక రహస్యాలను ఛేదించడానికి మరియు ప్రపంచ భూశాస్త్రీయ సమాజానికి దోహదపడే ఊఎ మిషన్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

ఈ వేడుక మన దేశం యొక్క గొప్ప భౌగోళిక వారసత్వాన్ని జరుపుకోవడానికి మరియు భౌగోళిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో ఉఎ యొక్క కొనసాగుతున్న ప్రయత్నాలను హైలైట్ చేయడానికి ఒక వేదికగా ఉపయోగపడింది.

నేడు గుజరాత్, రాజస్థాన్‌లలో ప్రధానమంత్రి పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 11: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2024 మార్చి 12న గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు. ఆ రోజున ముందుగా ఉదయం 9:15 గంటలకు గుజరాత్‌లో రూ.85,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి శంకుస్థాపన, జాతికి అంకితం చేస్తారు. అటుపైన ఉదయం 10 గంటలకు సబర్మతి ఆశ్రమానికి వెళ్లి, కొచ్రాబ్ ఆశ్రమాన్ని ప్రారంభించడంతోపాటు గాంధీ ఆశ్రమ స్మారక చిహ్నం బృహత్ ప్రణాళికను ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:45 గంటలకు రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో 'భారత్ శక్తి' పేరిట రక్షణ రంగంలో స్వదేశీ సామర్థ్యాలను ప్రదర్శించే త్రివిధ దళాల సంయుక్త, సమన్వయ యుద్ధ-వ్యూహ విన్యాసాలను ప్రధానమంత్రి నేరుగా తిలకిస్తారు.

రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో రక్షణ రంగంలో స్వదేశీ సామర్థ్యాలపై త్రివిధ దళాల సంయుక్త, సమన్వయ ప్రత్యక్ష యుద్ధ-వ్యూహ విన్యాసాలను ప్రధాని వీక్షిస్తారు. 'భారత్ శక్తి' పేరిట నిర్వహిస్తున్న ఈ కసరత్తులో భాగంగా స్వయం సమృద్ధ భారతం కార్యక్రమానికి అనుగుణంగా రూపొందించిన దేశీయ ఆయుధ వ్యవస్థలు, వేదికల శక్తిసామర్థ్యాలను త్రివిధ దళాలు ప్రదర్శిస్తాయి. ఈ మేరకు ఇది నింగి, నేల, నీరుతోపాటు సైబర్, అంతరిక్ష రంగాల్లో ఎదురయ్యే ముప్పులను దీటుగా తిప్పికొట్టడంలో భారత సాయుధ దళాల సమీకృత కార్యాచరణ సామర్థ్యాన్ని ఈ వాస్తవిక-సమీకృత-బహుళ రంగ ఈ విన్యాసాల్లో ప్రదర్శించే కీలక ఆయుధాలు, ఆయుధ వ్యవస్థలలో- టి-90 (ఐఎం) ట్యాంకులు, ధనుష్/సారంగ్ గన్ వ్యవస్థలు, ఆకాష్ ఆయుధ వ్యవస్థలు, రవాణా డ్రోన్, రోబోటిక్ మ్యూల్, అడ్వాన్స్ లైట్ హెలికాప్టర్ (ఎఎల్‌హెచ్), మానవరహిత వైమానికదళ వాహనాలు వంటివి ఉన్నాయి. ఇవన్నీ భారత సైనికదళాల అధునాతన క్షేత్రస్థాయి యుద్ధ, గగనతల నిఘా సామర్థ్యాలను ప్రస్ఫుటం చేస్తాయి.

మరోవైపు భారత నావికాదళం నౌకా విధ్వంసక క్షిపణులు, స్వయం చలిత గగనతల రవాణా వాహనాలు, విస్తరిత గగనతల లక్ష్యాలు తదితర సామర్థ్యాలను ప్రదర్శిస్తుంది. ఇవన్నీ భారత సముద్రతల శక్తిసామర్థ్యాలు, అత్యాధునిక సాంకేతికతను చాటిచెబుతాయి. అలాగే భారత వైమానిక దళం కోసం దేశీయంగా రూపొందించిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్, లైట్ యుటిలిటీ హెలికాప్టర్లు, అధునాతన తేలికపాటి హెలికాప్టర్లను ప్రదర్శిస్తుంది. ఈ ఆయుధ వ్యవస్థలు ఆకాశంలో భారత యుద్ధ పాటవాన్ని, బహుముఖ ప్రజ్ఞను స్పష్టం చేస్తాయి.

సమకాలీన, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడంతోపాటు స్వదేశీ పరిష్కారాలతో వాటిని దీటుగా తిప్పికొట్టడంలో భారత్ సర్వ సన్నద్ధతకు ఇవన్నీ సంకేతాలుగా నిలుస్తాయి. ఈ మేరకు ప్రపంచ వేదికపై భారత దేశీయ రక్షణరంగ శక్తిసామర్థ్యాల పునరుత్థానం, ఆవిష్కరణల బలాన్ని విశదం చేస్తాయి. భారత సాయుధ బలగాల శక్తియుక్తులు, కార్యాచరణ సామర్థ్యం, స్వదేశీ రక్షణ పరిశ్రమ మేధస్సు, నిబద్ధతను ప్రదర్శించడం ద్వారా రక్షణ రంగంలో స్వయం సమృద్ధి దిశగా భారత్ బలమైన పురోగమనానికి ఇవన్నీ నిదర్శనంగా నిలుస్తాయి.

అహ్మదాబాద్‌లో ప్రధానమంత్రి రైల్వే మౌలిక సదుపాయాల కల్పన, అనుసంధానానికి ఉత్తేజమిస్తూ, అహ్మదాబాద్‌లోని ప్రత్యేక రవాణా కారిడార్ (డిఎఫ్‌సి) కార్యకలాపాల నియంత్రణ కేంద్రం ప్రాంగణంలో రూ.85,000 కోట్ల విలువైన పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన, జాతికి అంకితం చేస్తారు. అటుపైన ఉదయం 10 గంటలకు సబర్మతి ఆశ్రమానికి వెళ్లి, కొచ్రాబ్ ఆశ్రమాన్ని ప్రారంభించడంతోపాటు గాంధీ ఆశ్రమ స్మారక చిహ్నం బృహత్ ప్రణాళికను ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:45 గంటలకు రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో 'భారత్ శక్తి' పేరిట రక్షణ రంగంలో స్వదేశీ సామర్థ్యాలను ప్రదర్శిస్తుంది. ఇవన్నీ భారత సముద్రతల శక్తిసామర్థ్యాలు, అత్యాధునిక సాంకేతికతను చాటిచెబుతాయి. అలాగే భారత వైమానిక దళం కోసం దేశీయంగా రూపొందించిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్, లైట్ యుటిలిటీ హెలికాప్టర్లు, అధునాతన తేలికపాటి హెలికాప్టర్లను ప్రదర్శిస్తుంది. ఈ ఆయుధ వ్యవస్థలు ఆకాశంలో భారత యుద్ధ పాటవాన్ని, బహుముఖ ప్రజ్ఞను స్పష్టం చేస్తాయి.

సమకాలీన, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడంతోపాటు స్వదేశీ పరిష్కారాలతో వాటిని దీటుగా తిప్పికొట్టడంలో భారత్ సర్వ సన్నద్ధతకు ఇవన్నీ సంకేతాలుగా నిలుస్తాయి. ఈ మేరకు ప్రపంచ వేదికపై భారత దేశీయ రక్షణరంగ శక్తిసామర్థ్యాల పునరుత్థానం, ఆవిష్కరణల బలాన్ని విశదం చేస్తాయి. భారత సాయుధ బలగాల శక్తియుక్తులు, కార్యాచరణ సామర్థ్యం, స్వదేశీ రక్షణ పరిశ్రమ మేధస్సు, నిబద్ధతను ప్రదర్శించడం ద్వారా రక్షణ రంగంలో స్వయం సమృద్ధి దిశగా భారత్ బలమైన పురోగమనానికి ఇవన్నీ నిదర్శనంగా నిలుస్తాయి.

అహ్మదాబాద్‌లో ప్రధానమంత్రి రైల్వే మౌలిక సదుపాయాల కల్పన, అనుసంధానానికి ఉత్తేజమిస్తూ, అహ్మదాబాద్‌లోని ప్రత్యేక రవాణా కారిడార్ (డిఎఫ్‌సి) కార్యకలాపాల నియంత్రణ కేంద్రం ప్రాంగణంలో రూ.85,000 కోట్ల విలువైన పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన, జాతికి అంకితం చేస్తారు.

శంకుస్థాపన చేయనున్న ప్రాజెక్టులు: రైల్వే వర్క్‌షాప్‌లు, లోకో షెడ్లు, పిట్ లైన్‌లు/కోచింగ్ డిపోలు; ఫాల్నా-బారామతి కొత్త మార్గం; విద్యుత్ ప్రసార వ్యవస్థ ఉన్నతీకరణ పనులు ఉన్నాయి. అలాగే తూర్పు 'డిఎఫ్‌సి' పరిధిలోని న్యూ ఖుర్జా-సాహ్నేవాల్, న్యూ రేవారీ, న్యూ కిషన్‌గఢ్, న్యూ ఘోల్వాడ్, న్యూ మకర్‌పురా తదితర ప్రాంతాల నుంచి సరకు రవాణా రైళ్లను కూడా ప్రధానమంత్రి జెండా ఊపి సాగనంపుతారు.

ఈ కార్యక్రమాల్లో భాగంగా రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన 50 ప్రధానమంత్రి భారతీయ జనౌషధి విక్రయ కేంద్రాలను ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. ఈ కేంద్రాల్లో ప్రజలకు చౌకధరతో నాణ్యమైన జనరిక్ మందులు లభ్యమవుతాయి.

అంతేకాకుండా 51 'గతిశక్తి బహుళ సరకు రవాణా కూడళ్లను ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. ఈ కూడళ్ల నుంచి వివిధ రవాణా సాధనాల ద్వారా సరకు రవాణా నిరంతరాయంగా సాగుతుంది. ఈ రైల్వే ప్రాజెక్టులతోపాటు 80 సెక్షన్లలో 1045 రూట్ కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసిన స్వయం చలిత సిగ్నలింగ్ వ్యవస్థను ప్రధానమంత్రి దేశానికి అంకితం చేస్తారు. ఈ ఉన్నతీకరణ కార్యక్రమాల వల్ల రైలు కార్యకలాపాల్లో భద్రత-సామర్థ్యం ఇనుమడిస్తాయి. ఇవేకాకుండా 2,646 స్టేషన్ల డిజిటల్ నియంత్రణ సదుపాయాన్ని కూడా ప్రధాని జాతికి అంకితం చేస్తారు. తద్వారా రైళ్ల నిర్వహణ సామర్థ్యం, భద్రతను మెరుగవుతాయి.

ఈ పర్యటనలో ప్రధానమంత్రి 35 రైల్ కోచ్ రెస్టారెంట్లను జాతికి అంకితం చేస్తారు. వీటిద్వారా రైల్వేలకు ప్రయాణిక చార్జీయేతర ఆదాయం సమకూరడంతోపాటు ప్రయాణికులుసహా, ఇతర ప్రజల ఆహార అవసరాలు కూడా తీరుతాయి.

ఇక దేశవ్యాప్తంగా 1500కుపైగాగల 'ఒక స్టేషన్-ఒక ఉత్పత్తి' విక్రయ కేంద్రాలను ప్రధాని జాతికి అంకితం చేస్తారు. ఈ విక్రయ కేంద్రాలు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడంతోపాటు స్థానిక చేతివృత్తులవారు, హస్తకళాకారుల ఆదాయార్జనకు తోడ్పడతాయి.

గుజరాత్ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి దేశంలోని 975 ప్రాంతాల్లో సౌరశక్తి సదుపాయం కల్పించబడిన రైల్వే స్టేషన్లు/ఇతర ప్రభుత్వ భవనాలను జాతికి అంకితం చేస్తారు. ఈ వినూత్న కార్యక్రమం భారత పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనకు దోహదం చేయడంతోపాటు రైల్వే రంగంలో కర్బన ఉద్గ

అస్సాంలో కజిరంగా జాతీయ పార్కును సందర్శించిన ప్రధాని

న్యూఢిల్లీ, మార్చి 11: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ ఉదయం అస్సాంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం కజిరంగా జాతీయ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా కజిరంగా జాతీయ పార్కును భారత పౌరులంతా సందర్శించాలని, ఇక్కడి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించాలని శ్రీ మోదీ పిలుపునిచ్చారు. ఈ పార్కు పరిరక్షణ ద్వారా పర్యావరణ సంరక్షణలో పాలుపంచుకుంటున్న 'వన దుర్గ' మహిళా అటవీ గార్డుల బృందంతో ప్రధాని కొంతసేపు ముచ్చటించారు. ఈ సహజ వారసత్వ సంపద రక్షణలో వారి అంకితభావాన్ని, సాహసాన్ని ఆయన ప్రశంసించారు. పార్కు సందర్శన సమయంలో అక్కడి గజత్రయం 'లఖిమాయి, ప్రద్యుమ్న, ఫూల్‌మాయి'లకు చెరకు గడలు అందిస్తూ, ఆ దృశ్యాలను ప్రజలతో పంచుకున్నారు.

"ఈ రోజు ఉదయం నేను అస్సాంలోని కజిరంగా జాతీయ పార్కును సందర్శించాను. కనుచూపు మేర పరచుకున్న పచ్చదనం నడుమ ఈ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం అరుదైన ఒంటికొమ్ము ఖడ్గమృగాలు సహా వైవిధ్యభరిత వృక్ష-జంతుజాలంతో అలరారుతోంది." అని ప్రధాని పేర్కొన్నారు.

అలాగే "కజిరంగా జాతీయ పార్కును సందర్శించి, ఇక్కడి అద్భుత ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించాలని, అస్సాం ప్రజల సౌహార్ద ఆతిథ్యాన్ని చవిచూడాలని, నేను మీ అందర్నీ కోరుతున్నాను. ప్రతి సందర్శన మన ఆత్మను సుసంపన్నం చేస్తూ, అస్సాం హృదయానురాగంతో మిమ్మల్ని లోతుగా మమేకం చేసే ప్రదేశమిది" అని పౌరులకు పిలుపునిచ్చారు.

"ఈ పార్కులో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న 'వన దుర్గ' మహిళా అటవీ గార్డుల బృందంతో కొద్ది సేపు ముచ్చటించాను. మన అడవులతోపాటు వన్యప్రాణుల సంరక్షణలో వారెంతో ధైర్యసాహసాలు ప్రదర్శిస్తున్నారు. మన సహజ వారసత్వ సంపద పరిరక్షణలో వారి అంకితభావం, సాహసం అందరికీ నిజంగా స్ఫూర్తిదాయకం" అని ప్రధాని ప్రశంసించారు.

''లఖిమాయి, ప్రద్యుమ్న, ఫూల్‌మాయి'లకు చెరకు తినిపించాను. కజిరంగా పార్కు పేరు వినగానే మనకు ఒంటికొమ్ము ఖడ్గమృగాలే గుర్తుకొస్తాయి. కానీ, ఇక్కడ అనేక ఇతర జంతు జాతులతోపాటు పెద్ద సంఖ్యలో ఏనుగులు కూడా ఉన్నాయి" అని ప్రధాని పేర్కొన్నారు.

వరంగల్‌లో స్టార్ మా సత్యభామ నటీనటుల రిసెప్షన్ హంగామా

వరంగల్ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ప్రముఖ తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెల్ అయిన స్టార్ మా, వరంగల్‌లో తమ ప్రముఖ షో "సత్యభామ" లో ఎక్కువ మంది అభిమానించే పాత్రలు సత్యభామ మరియు క్రిష్‌ల కోసం ఆకట్టుకునే రీతిలో రిసెప్షన్‌ను నిర్వహించింది. ఎంతోకాలంగా అభిమానులు ఎదురుచూస్తున్న సత్యభామ మరియు క్రిష్‌ల ఊహించిన ఆన్-స్క్రీన్ వివాహాన్ని ఈ కార్యక్రమం వేడుక చేసుకుంది. ఈ రిసెప్షన్ ఈ షో కు ప్రత్యేకమైన ప్రచార కార్యకలాపంగా ఉపయోగపడింది. ఈ సీరియల్ నేపథ్యంలో, మార్చి 10, ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి వరంగల్‌లోని వెంకటేశ్వర కన్వెన్షన్ , గార్డెన్‌లో ఈ రిసెప్షన్ జరిగింది. అభిమానులు తమ అభిమాన టీవీ తారలను కలుసుకుని, పలకరించడానికి, సరదా ఆటలు ఆడుకోవడానికి మరియు సత్యభామ మరియు క్రిష్‌లతో సరదాగా గడిపేందుకు అత్యుత్తమ అవకాశం అందించింది.ప్రస్తుతం, "సత్యభామ" ఎపిసోడ్‌లు ప్రతి సోమవారం నుండి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు స్టార్ మాలో ప్రసారమవుతున్నాయి. సత్యభామ మరియు క్రిష్‌ల ప్రేమకథ ప్రేక్షకులను అశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ రిసెప్షన్ అభిమానులలో ఆసక్తిని రేకెత్తించింది.

ఈ ప్రత్యేక కార్యక్రమ నిర్వహణ గురించి ఒక అభిమాని వసంత మాట్లాడుతూ , "వరంగల్‌లో ఏర్పాటు చేసిన ఈ వేడుక మాకు అపూర్వ అనుభూతులను కలిగించింది . ఇంతమంది తారాగణాన్ని ఒకే చోట చూడటం వారితో కలిసి గేమ్స్ ఆడటం ... ఆ ఆనందం మాటల్లో వర్ణించలేను " అని అన్నారు ఈ రిసెప్షన్ కు హాజరైన వరంగల్ వాసి శ్రీమతి సులోచన మాట్లాడుతూ "ఈ సీరియల్ లో సత్యభామ ను చూస్తుంటే మా మనమరాలినే చూస్తున్నట్లుంది. అందుకే ఈ సీరియల్ ను అసలు మిస్ కాను. టివిలో కనిపించే వారు మా కళ్ళముందు వున్నారంటే అసలు నమ్మలేక పోయాను. స్టార్ మా వాళ్లు మా లాంటి అభిమానుల కోసం ఒక చక్కటి కార్యక్రమం చేశారు" అని అన్నారు. స్టార్ మా అసాధారణమైన వినోద అనుభవాలను ప్రేక్షకులకు అందించడానికి కట్టుబడి ఉంది. భవిష్యత్తులో మరిన్ని సంచలనాత్మక కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆహ్లాదపరిచేందుకు ఎదురుచూస్తోంది.

అంబర్పేట్ సర్కిల్ 16 సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్ పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అంబర్పేట్ సర్కిల్ 16 సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్ అవినీతి కి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తూ జిహెచ్ఎంసి ని భ్రష్టు పట్టిస్తూ అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తూ మహిళా కార్పొరేటర్ల భర్తలతో లాలూచీ పడుతూ అవినీతికి పాల్పడుతున్నాడు సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్ పై వెంటనే విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ డిమాండ్ చేసారు. ఈ మేరకు ప్రజావానిలో జిహెచ్ఎంసి కమిషనర్ కు పిర్యాదు చేసారు. ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్న ఇతనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులు జిహెచ్ఎంసి లో ఉండడం వేస్ట్ ఇతని డంపింగ్ యార్డ్ లో డ్యూటీ వేయాలి అంబర్పేట్ 16 లో సర్కిల్లో పిచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుపుతున్న యజమానులకు సహకరిస్తూనాడు జిహెచ్ఎంసి కమిషనర్ ఇతని పై వెంటనే తకు చర్యలు తీసుకోవాలని కోరారు.

పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన కలెక్టర్

నిజామాబాద్, మార్చి 11:పోలీస్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఔట్ లెట్ ను నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చేందుకు వీలుగా నిజామాబాద్ నగరంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను సోమవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ? నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఐ.ఓ.సి ఔట్ లెట్ ప్రారంభించడం ఇదే ప్రథమమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐ.పి.ఎస్. బి.చైతన్య రెడ్డి, సీనియర్ మేనేజర్ మోహన్ కిషోర్, నిజామాబాద్ ఆర్మ్ డ్ ఎ.సి.పి రాజా వెంకట్ రెడ్డి, నాగయ్య, నిజామాబాద్ ఐ.ఓ.సి.సి.ఎల్ ఆఫీసర్ క్రాంతి కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు పెట్రోలు బంక్ ల కంటే కూడా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ఔట్లెట్లు ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నాయన్నారు. అంతేకాకుండా పోలీస్ శాఖ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నడపబడే ఈ పెట్రోల్ బంక్ నుండి వచ్చే లాభాలను పోలీ సు కుటుంబాల సంక్షేమానికి వెచ్చించాలని నిర్ణయించడం ఎంతో గొప్ప విషయమని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగినవార్ ను అభినందించారు.

పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ? ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, పోలీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో నిర్వహించే ఈ పెట్రోల్ బంక్ నుండి వచ్చే లాభాలను పూర్తిగా పోలీస్ కుటుంబాల సంక్షేమానికి వెచ్చిస్తామన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయి ల్ కార్పొరేషన్ సి.జి.యం శుభ్రత్ రత్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఐ.ఓ.సి ఔట్ లెట్ ప్రారంభించడం ఇదే ప్రథమమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఐ.పి.ఎస్. బి.చైతన్య రెడ్డి, సీనియర్ మేనేజర్ మోహన్ కిషోర్, నిజామాబాద్ ఆర్మ్ డ్ ఎ.సి.పి రాజా వెంకట్ రెడ్డి, నాగయ్య, నిజామాబాద్ ఐ.ఓ.సి.సి.ఎల్ ఆఫీసర్ క్రాంతి కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ

హైదరాబాద్, మార్చి 11:ఫరూక్ నగర్ మండలం కొండన్నగూడ గ్రామ ఎంపీటీసీ పాత్లావత్ లక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సోమవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 'ఆధ్వర్యంలో సమక్షంలో ఆమె కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకగతంలో ఆమె కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీగా గెలుపొందారు. అయితే రాజకీయ సమీకరణలో భాగంగా ఆమె గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. లక్ష్మి ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు..

దళితులకు కేటాయించిన ఇండ్ల స్థలాలకు రక్షణ కల్పించాలి

- బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ కోవూరి సత్యనారాయణ గౌడ్

సంగారెడ్డి మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); దళితులకు కేటాయించిన ఇండ్ల స్థలాలకు రక్షణ కల్పించాలని బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ కోవూరి సత్యనారాయణ గౌడ్ డిమాండ్ చేసారు. ఈ మేరకు సదాశివపేట తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సంబంధిత ఆధారాలను పరిశీలన లోకి తీసుకొని దళితులకు న్యాయం చేయాలని కోరారు.సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంకు చెందిన దళితులకు సదాశివపేట తహసిల్దార్ కార్యాలయం వారు 9 ఇండ్ల స్థలాల(ప్లాట్లు)ను, వెంకటాపురం , ఇస్రితాబాద్ మరియు పలు గ్రామాలకు రోడ్డు నిర్మాణంలో భాగంగా భూమిని కోల్పోయిన జంగిలి అంజయ్య, జంగిల్ బాగయ్య, జంగిలి రామస్వామి, జంగిలి మల్లేశం, జంగిలి అనసూయ, జంగిలి అనసూయ, జంగిలి శాంతమ్మ , జంగిలి లక్ష్మి, జంగిలి బాగమ్మ వారికి 70 గజాల ఇండ్ల స్థలాలను సిద్దాపురం, సదాశివపేట సర్వేనెంబర్ 260 లో పట్టాలు మంజూరు చేసి కేటాయించారు. ఇట్టి ఇండ్ల స్థలాలను కొందరు దుండగులు అక్రమనకు పాల్పడుతుంటే బాధితులు సదాశివపేట తహసిల్దార్ కార్యాలయమును సంప్రదించారు. ఇట్టి విషయంలో సదాశివపేట తహసిల్దార్ గారు సంపూర్ణ న్యాయం దళితులకు చేకూరుస్తామని తెలియజేశారు. అదేవిధంగా శాంతి భద్రతలను కాపాడుటకు ఇట్టి విషయాన్ని ప్రత్యుత్తరం ద్వారా సమాచార నిమిత్తం కోసం సదాశివపేట పోలీస్ కార్యాలయంలో బాధితులు అయినా దళితులు తెలియజేశారు. దళితులకు న్యాయం జరిగేలా చూడాలని మల్లారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ ఖజ , బాధితులు జంగిలి అంజయ్య, జంగిలి మల్లేశం, జంగిలి సంగమేష్, జంగిలి లక్ష్మి, మరియు మహిళలు సదాశివపేట తహసిల్దార్ గారిని, సదాశివపేట సిఐ ని విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ శాఖ మంత్రి జిల్లాలో విధులకు హాజరు కాని వ్యవసాయ అధికారులు

-అధికారులపై చర్యలకు రైతుల డిమాండ్

ఖమ్మం మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):ఖమ్మం జిల్లాలోని మండల కేంద్రాలలో అనేక వ్యవసాయ శాఖ కేంద్రం లలో బయోమెట్రిక్ యంత్రాలు లేకపోవడంతో మండల వ్యవసాయ అధికారులు సకాలములో విధులకు హాజరు కావడంలేదు మరియు ఇష్టారాజ్యంగా విధులకు రావడం వల్ల మరియు ఒక్కొక్కరు పది రోజులకు ఒకసారి విధులకు హాజరవుతున్నారు ఉదాహరణకు ఈ మధ్యలో సత్తుపల్లిలో భూసార పరీక్ష కేంద్రాలలో పనిచేయుచున్న మండల అధికారి పది రోజులకు ఒకసారి విధులకు హాజరు కావడం వల్ల రైతులకు అందుబాటులో లేకపోవడం వల్ల భూసార పరీక్ష కేంద్రంలో రైతులు ఇబ్బందులకు గురి కావడంతో ఆందోళన చేస్తున్నారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి బయోమెట్రిక్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి వ్యవసాయ భూసార పరీక్ష కేంద్రాలలో సాయిల్ బెస్ట్ వ్యవసాయ క్షేత్ర మండల అధికారులు లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా జీతాలు తీసుకుంటూ ప్రైవేట్ వ్యాపారులకు కొమ్ము కాస్తున్నారు అందులో ఒక అధికారిగారు నేరుగా నన్ను రాష్ట్ర వ్యవసాయక సంచాలకులు నన్ను విధులకు పది రోజులకు ఒకసారి వెళ్ళమన్నారని ధైర్యంగా చెప్పుకుంటున్నారు వెంటనే వ్యవసాయ శాఖ ఖమ్మం జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేసి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు మంత్రికి వినతి పత్రం అందజేశారు లేని పక్షంలో ముఖ్యమంత్రిని గారిని కలిసి మండల వ్యవసాయ శాఖ అధికారులు తొలగించాలని వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.

ప్రజావాణికి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, మార్చి 11: (నేటినిజం ప్రతినిధి):సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణికి 100 అర్జీలు అందగా జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అర్జీ దారులు తమ ఫిర్యాదులను అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని వాటిని సకాలంలో పరిష్కరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని సిద్ధం చేయాలి

-ఒక లక్ష 88 వేల టన్నుల లక్ష్యం.

-జిల్లా స్థాయి అధికారులు తో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.

సంగారెడ్డి, మార్చి 11: (నేటినిజం ప్రతినిధి): నెల రోజుల్లో పంట కోతకు రానున్న యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.

సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం జిల్లా పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్, సంబంధిత శాఖల అధికారులతో , రానున్న యాసంగి సీజన్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష జరిపారు.

యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ఖాళీ సంచల కొరత లేకుండా చూడాలని అధికారుల ను ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తేమ శాతాన్ని పరిశీలించే యంత్రాలు తూర్పారు బట్టి యంత్రాలు అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల తీసుకొచ్చే దాన్యం తాలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు

జిల్లాలో ఐకెపి సహకార సంఘాలఆధ్వర్యంలో84, పి ఏ సి ఎస్ -76, డి సి ఏమ్ ఎస్ 32 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు.

రైతులు తాము తీసుకువచ్చే దాన్యంలో తాలు లేకుండా ధాన్యం తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, డి ఏం సివిల్ సప్లై ప్రశాంత్, డి సి ఓ ప్రసాద్, సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

పౌరసత్వ సవరణ చట్టం పై నోటిఫికేషన్ విడుదల

న్యూ డిల్లీ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);లోక్‌సభ ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టం పై నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌లో సీఏఏ నిబంధనలను వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం 2019 డిసెంబర్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదింప చేసుకొన్నది. మతపరమైన హింస కారణంగా 2014, డిసెంబర్ 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్గానిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రిస్టియన్ మతస్తులకు పౌరసత్వం ఇచ్చేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు.అయితే 1955 పౌరసత్వ చట్టాన్ని సవరిస్తూ తీసుకొచ్చిన ఈ కొత్త చట్టంలో ముస్లింలను మినహాయించడం వివాదానికి దారితీసింది. ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రధానంగా ఈశాన్య రాష్ట్రాల్లో పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి.

35.47 టన్నుల పిడి యస్ రైస్ సీజ్ చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు

సంగారెడ్డి, మార్చి 11: (నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ పంపిణీ పిడి యస్ రైస్ అక్రమ రవాణ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు, 35. 47 టన్నుల పిడి యస్ రైస్ సీజ్.

పోలీసుల వివరాల మేరకు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాను సారం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల అసాంఘీక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేం దుకు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిసు న్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారము నాడు రాత్రి 11 గంటల సమయంలో రుద్రారం రింజిమ్ దాభా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు అనుమానస్పదంగా వస్తున్న లారీ (ఐం 38 ం 4584) తనిఖీ చేయగా అందులో 35,470 టన్నుల పిడి యస్ రైస్ ఉన్నట్లు గుర్తించి, నిందితులు దా వ్వరకా, గుజరాత్ కి చెందిన వి. సాగర్ భాయ్(28) , పరమార్ వక్క(19) ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, 35.47 టన్నుల పిడియస్ రైస్, రెండు సెల్ ఫోన్ లను సీజ్ చేసి తదుపరి విచారణకై పటాన్ చెర్వు పోలీసు స్టేషన్ కు తరలించారు.

జిల్లాలో ధరణికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్

ఖమ్మం, మార్చి 11:(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో ధరణికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ త్వరితగత్తిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సముదాయంలో తహసీల్దార్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా లో ధరణి పెండింగ్ ఫైల్స్ ప్రక్రియ పై సమీక్షించి తహసిల్దార్ లకు పలు ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారీగా తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్.డి.ఓ. గణేష్, కలెక్టరేట్ ఎ.ఓ. అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు నాగేశ్వరావు, మదన్ గోపాల్, సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, మార్చి 11:(నేటినిజం ప్రతినిధి):పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ గా నిర్వహిం చుటకు ఆయా శాఖల అధికారులు సమన్వయంగా వ్యవహరించాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారుసోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం, పదో తరగతి పరీక్షల నిర్వహణపై రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడ ఎతూ పదో తరగతి పరీక్షలు మార్చి 18 వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ దాకా నిర్వహించనున్నారని కలెక్టర్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. మొత్తం విద్యార్థులు 10,300 మంది హాజరు కానున్నారని వెల్లడించారు. జిల్లాలోని మొత్తం 68 సెంటర్ లలో పరీక్షలు నిర్వహిం చను న్నట్లు 55 మంది ఇన్విజిలేటర్స్ పనిచేస్తారని ఆయన తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికంటే గంట ముందే చేరుకోవాలని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురా వద్దని సూచించారు.ఫ్లయింగ్ స్క్వాడ్ మూడు బృందాలుపని చేస్తాయని చెప్పారు ప్రతి సెంటర్కు రెండు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పరీక్ష కేంద్రాలను శుభ్రం చేయించా లని, తాగు నీటి వసతి కల్పించాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్య సిబ్బంది వద్ద మాత్రలు, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా పెట్టుకోవాలని, పరీక్షలు నిర్వహించే రోజుల్లో ఆర్టీసీ వారు బస్ లను సమయానుకూలంగా నడిపించాలని, విద్యుత్ అధికారులు విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.

చేవెళ్ళ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ

హైదరాబాద్, మార్చి 11: బంజారాహిల్స్ నందినగర్ నివాసంలో కేసీఆర్ చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. లోక్‌సభ ఎన్నికల కార్యాచరణ, బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థిపై సమావేశంలో చర్చిస్తున్నారు.

ఈ సమావేశానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు పైలట్ రోహిత్ రెడ్డి, మెతుకు ఆనంద్, మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్, సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్ రెడ్డితో పాటు పలువురు హాజరయ్యారు.

బిఆర్ఎస్ పార్టీకి ఎంపిటీసీ సభ్యుల మూకుమ్మడి రాజీనామా

మహబూబాబాద్, మార్చి 11:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన వైస్ ఎంపిపి బొమ్మరబోయిన కల్పన రాజ్ యాదవ్ తో సహా ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు బిఆర్ఎన్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వారిలో బొమ్మకల్లు ఎంపీటీసీ బానోతు రవీందర్ నాయక్, పోచంపల్లి ఎంపీటీసీ బానోతు విజయ సోమన్న నాయక్, గంట్లకుంట ఎంపీటీసీ ఈరెంటి అనురాధ శ్రీనివాస్, చిన్నవంగర ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్, కొరిపల్లి ఎంపీటీసీ ఎర్ర సబితా వెంకన్న సభ్యులు పెద్దవంగర మండల ఎంపీపీ ఈదురు రాజేశ్వరి మరియు ఆమె భర్త యగుబి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలయ్య ,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అండదండలతో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ సహచర ఎంపీటీసీ సభ్యులను బెదిరిస్తూ అవమానపరిచినందుకుగాను అదేవిధంగా ప్రతి గ్రామంలో రెండు గ్రూపులను సృష్టించి ఆర్థికంగా మానసికంగా తోటి ఎంపీటీసీ సభ్యులను నష్టపరిచినందుకుగాను మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా మండల పరిషత్ నిధులను దుర్వినియోగపరుస్తూ ఎప్పుడు నిధుల గురించి అడిగిన ఏకపక్షంగా నియంతగా తోటి ఎంపీటీసీ సభ్యులకు కనీస గౌరవం ఇవ్వకుండా ప్రవర్తిస్తున్నందుకుగాను పార్టీ సభ్యతలకు మూకుమ్మడి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తదుపరి తమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

ట్రియో లైట్స్ శ్రేణి - సీలింగ్ లైట్లు, బాటెన్స్ & ల్యాంప్స్ ఆవిష్కారంతో హోమ్ లైటింగ్ క్రాంప్టన్

హైదరాబాద్, మార్చి 11:నాణ్యత, లైటింగ్‌లో మార్గదర్శక ఆవిష్కరణలలో తన నిబద్ధతకు ప్రసిద్ధి చెం దిన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ మీ నివాస స్థలాలను అధునాతన, అసమాన శైలితో పునర్నిర్వచిస్తోంది. క్రాంప్టన్ తన సరికొత్త ప్రీమియం శ్రేణి, ట్రియో లైట్స్ శ్రేణిని ప్రారంభించింది. పరిశ్రమలో మొదటగా, ట్రియో రేంజ్ ఒకే ఉత్పత్తి నుండి మూడు విభిన్న లైటింగ్ అనుభవాలను అందిస్తుంది. సీలింగ్ లైట్‌లు, బ్యాటెన్‌ల మొదలుకొని ల్యాంప్స్ వరకు ప్రతి ఒక్కటి కూడా ఆటు అలంకారణ మరియు ఇటు పని తీరు అవసరాలు రెండింటినీ తీర్చడానికి వీలుగా చాలా జాగ్రత్తగా రూపొందించబడింది.

ఇళ్లు, హోటళ్లు, రెస్టారెంట్‌లు, కేఫ్‌లు, చిన్న కార్యాలయాలతో సహా వివిధ సెట్టింగ్‌లకు అనువైంది. ట్రియో శ్రేణి ఎల్ఈడీ లైట్లు కార్యాచరణ, రిఫైన్డ్ శైలితో నివాస స్థలాలను ఎలివేట్ చేస్తాయి. ఇంటీరియర్ డిజైన్ డైనమిక్ ల్యాండ్‌స్కేప్‌లో, సమకాలీన అభిరు చులు నిరంతరం ట్రెండ్‌లను పునర్ని ర్మిం చాయి. మారుతున్న అవసరాలకు అనుగుణంగా క్రాంప్టన్ లైట్లు సుస్థిరంగా అభివృద్ధి చెందాయి. ట్రియో శ్రేణిని ప్రవేశపెట్టడం సంప్రదాయ లైటింగ్ సొల్యూషన్స్ కు మించినది; ఇది ఆధునిక జీవన అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన లీనమయ్యే అనుభవాన్ని ఆవిష్కరిస్తుంది.

నేటి డైనమిక్ జీవనశైలిలో మనం గడిపే ప్రదేశాలు అనేక ఉపయోగాలను కలిగి ఉంటాయి, క్రాంప్టన్ అవి కేవలం ఆవాసాల కంటే ఎక్కువ అని గుర్తించింది; అవి లెక్కలేనన్ని సందర్భాలను ఏర్పరిచే వేదికలు. ట్రియో శ్రేణి అనేది ఒక ట్రా న్స్ ఫార్మేటివ్ లైటింగ్ సొల్యూషన్, ఇది థియేటర్, వర్క్, పార్టీ అనే మూడు విభిన్న మోడ్‌లతో ఒక ఉత్ప త్తిని అందిస్తోంది.

ఒక బటన్‌పై క్లిక్ చేయడం ద్వారా కూల్, వార్మ్, నేచురల్ లైట్ల కలయికతో, ఈ వినూత్న శ్రేణి విభిన్న మనోభావాలు, సందర్భాల ను అందిస్తుంది.

ఇప్పుడు, మీరు ఫోకస్డ్ వర్క్ కోసం కూల్ లైట్ స్ఫుటమైన బ్రైట్‌నెస్‌ని, రిలాక్స్ సాయంత్రం కోసం వెచ్చని వెలుతురు ఆహ్లాద వాతావరణానికి, ఉల్లాసమైన పార్టీ వాతావరణం కోసం సహజమైన, ఆహ్వానించదగిన ప్రకాశానికి మధ్య సులభంగా మారవచ్చు. కంపెనీ కొత్తగా ప్రారంభించిన లైటింగ్ శ్రేణి గురించి క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ‌ డ లైటింగ్ బిజినెస్ హెడ్ షాలీన్ నాయక్ మాట్లాడుతూ, ‘‘‘‘క్రాంప్టన్‌లో నాణ్యత,వినూత్నతలు ఎల్లప్పుడూ ఒకదానికొకటి కలిసి ఉంటాయి. లైటింగ్ కీలక పాత్ర పోషిస్తుందని మేం అర్థం చేసుకున్నాం. ఆధునిక జీవనం, మరియు మా వినియోగదారుల దైనందిన జీవన నాణ్యతను చురుకుగా మెరుగుపరిచే లైటింగ్ సొల్యూషన్‌లను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాం. వివిధ స్పేసెస్ ను ప్రకాశవంతం చేయ డం మాత్రమే కాకుండా ఆ సమయంలో అవసరానికి సరిపోయే లైటింగ్ అనుభవాన్ని సృష్టించాలని కూడా మేం విశ్వసిస్తున్నాం. అందుకే, ప్రజలు తమ ఇళ్లు ‌ డ కార్యస్థలాలలో లైట్లతో నిమగ్నమయ్యే విధానాన్ని పునర్నిర్వచించటానికి ట్రియో శ్రేణి సెట్ చేయబడింది. టెలివిజన్ / ప్రజంటేషన్ వీక్షణ అనుభవాన్ని మెరుగుపరచడానికి థియేటర్ వెచ్చదనం, వర్క్ స్పేస్ ఫోకస్ లేదా వేడుక ఉత్సాహాన్ని పెంచడానికి, మా కొత్త శ్రేణి ఆయా స్పేసెస్ కు కేవలం వెలుగునివ్వదు.

ఇది స్విచ్ యొక్క ప్రతి క్లిక్‌తో మీ ఇంటిని మెరుగుపరు స్తుంది. ఈ బహుముఖ లైటింగ్ అనుభవాలు ఒకదానిలో ఒకటిగా మారి మా వినియోగదారుల జీవితాల పై సానుకూల ప్రభావం చూపుతుందని మేం విశ్వసిస్తున్నాం" అని అన్నారు. పని మరియు అధ్యయనానికి అనువైన ఫోకస్ మోడ్‌లోని ఫోకస్డ్ కూల్ వైట్ లైట్ నుండి, థియేటర్ మోడ్ లోని వెచ్చని పరోక్ష కాంతి వరకు, అన్‌వైండింగ్ మరియు సినిమాటిక్ అనుభవాలకు అనువైనది మరియు రెండింటినీ కలిపి స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో ప్రత్యేక క్షణాల కోసం హైబ్రిడ్ మోడ్ ? ట్రియో శ్రేణి కేవలం ఒక స్విచ్ క్లిక్‌తో పరివర్తన ప్రభావాన్ని అందిస్తుంది.

పిడికెడు గింజలు 2- గిన్నెడు నీళ్లు

– వేసవి వేళ చిరు ప్రాణులను కాపాడుదాం..!

–ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి పిలుపు

హైదరాబాద్ మార్చ్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);వేసవి ఎండలు ముదురుతున్న వేళ చిరు ప్రాణులు అయిన పిచ్చుకలు, పావురాలు, కుక్కలు పిల్లుల లాంటి జంతువులకు మన వంతుగా మంచినీరు ఏర్పాటు చేయాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రజలకు ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. జీవ వైవిధ్యంలో భాగమైన ఆయా జీవులు మానవబి వృద్ధిలో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం తప్పనిసరిగా ప్రభుత్వ కార్యాలయాలపై చిరుప్రాణుల కోసం నీటి తొట్లు ఏర్పాటుచేసేలా ఆయా సంస్థల హెచ్ ఓ డీ లకు ఆదేశాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. అలానే స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు కూడా చిరు ప్రాణుల దాహార్తి తీర్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వ జీవులు ఆరోగ్యంగా, క్షేమంగా ఉంటేనే పర్యావరణ సమతుల్యత ఉంటుందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని గుర్తు చేశారు. మరోవైపు అడవుల్లో వన్యప్రాణులకు నీరు లేక ఇబ్బంది పడుతున్న వార్తలు వస్తున్నాయని, ఆ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని, తక్షణమే రాష్ట్ర చీఫ్ సెక్రటరి అధికారులకు పరిష్కార ఆదేశాలు ఇవ్వాలని సోమవారం గోపాల్ రెడ్డి పత్రికా విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణతోనే సమాజ మనుగడ కాబట్టి ప్రతి ఒక్కరూ చిరుప్రాణుల దాహార్తి తీర్చే చొరవ తీసుకోవాలని కోరారు.

సాగుకు నీరివ్వని చేతకాని ప్రభుత్వం

-రేవంత్ పై జగదీష్ రెడ్డి గరం గరం

హైదరాబాద్, మార్చి 11: బీఆర్ఎస్. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ? రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటుతున్న ఇంకా ఏం అభివృద్ధి పనులు చేయడం లేదని అన్నారు. పల్లెల్లో, పట్టణాల్లో నీళ్లు లేక ప్రజలు ట్యాంకర్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కరువు వచ్చిందని అన్నారు.

నాగార్జున సాగర్‌లో నీళ్లు ఉన్నా రైతులకు నీళ్లు ఇవ్వడం సీఎం రేవంత్ రెడ్డికి చేత కావడం లేదని మండిపడ్డారు. రేవత్ రెడ్డి సీఎం హోదాలో ఉండి బీఆర్ఎస్ నేతల గురించి అనభ్యంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరంలో 400 క్యూసెక్కుల నీళు వృథాగా పోతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులనే రేవంత్ ప్రారంభిస్తూ.. గొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ కొట్టుకుపోవాలని చూస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన మానికరువు పర్యటన చేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ నేత గుత్తా అమిత్ రెడ్డినీ ఎవరూ అడ్డుకోవడం లేదని? ఆయనే తమను అడ్డుకుంటున్నారని చెప్పారు. మరో రెండు రోజుల్లో నల్లగొండ , భువనగిరి ఎంపీ స్థానాలకు అభ్యర్థులను మాజీ సీఎం కేసీఆర్ ప్రకటిస్తారని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలిపారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

హన్మకొండ, మార్చి 11: (నేటి నిజం ప్రతినిధి) విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొం దించుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారుజన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిం చిన రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబ రాలలో కాజీపేట ఫాతిమానగర్ లోని సెయింట్ గాబ్రియేల్ పాఠశాల విద్యా ర్థులు ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతి సాధించగా సో మవారం పాఠశాలలో జరిగిన బహు మతి ప్రదానోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతు విద్యార్థు లు శాస్త్రీయ అవగాహనను పెంపొందించుకోవడమే కాకుండా నిత్యజీవితంలో కూడా ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి శాస్త్రీయంగా ఆలోచించాలన్నారు. జన విజ్ఞాన వేదిక సంస్థ సమాజంలోని మూఢ నమ్మకాల నిర్మూలనకు పాటుపడుతూ , విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రతి సంవత్స రం రాష్ట్రస్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తూ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి గత మూ డు దశాబ్దాలుగా చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై మాట్లా డుతూ రాష్ట్రస్థాయిలో హనుమకొండ జిల్లా నుండి సెయింట్ గాబ్రియేల్ పాఠ శాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించినందులకు అభినందనలు తెలిపారు. ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు బి సాత్విక్ రెడ్డి, పి నైధ్రువ, వై వరుణ్, గైడ్ టీచర్ ఎం. శిరీషలకు సర్టిఫికెట్ల ప్రదానంతో పాటు బహుమతులుగా టెలిస్కోపు, మైక్రోస్కోపులను కలెక్టర్ చేతుల మీదుగా సెయింట్ గాబ్రియేల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆంథోనీకి జన విజ్ఞాన వేదిక వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక చెకుముకి ఇంచార్జి నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, జన విజ్ఞాన వేదిక బాధ్యులు డాక్టర్ రాములు, కాజీపేట పురుషో త్తం, ప్రొఫెసర్ రామారావు, ఉమా మహేశ్వరరావు,శ్రీనివాస్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్ట్ కార్డ్ కథల పోటీ ఫలితాలు

సాహితీకిరణం గౌరవ సంపాదకులు గుదిబండి వెంకటరెడ్డి 83వ జన్మదినం సందర్భంగా నిర్వహించిన పోస్టుకార్డ్ కథల పోటీలో గెలుపొందిన విజేతలు- రూ॥1000/- చొప్పున 5 సమాన బహుమతులు.

1) తిండిగింజ ఆవేదన- దారం గంగాధర్ -నిజామాబాద్ - సెల్:9848384777,2) పులివేట కథ -కోట్ల వనజాత- మహబూబ్‌నగర్- సెల్:.9940233261,3) బహుమతి-ఎం. సుగుణ రావు-విశాఖపట్టణం-సెల్: 9704677930, 4) బొమ్మ- శైలజామిత్ర-హైదరాబాద్ -సెల్:9290900879, 5) తల్లి ప్రేమ - చంద్ర శేఖర్- చిత్తూరు -సెల్:9490050214. ఏప్రియల్ 2వ తేదీన హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించబడే సాహితీకిరణం గౌరవ సంపాదకులు గుదిబండి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలలో బహుమతి ప్రదానం జరుగును. విజేతలు స్వయంగా వచ్చి బహుమతి స్వీకరించవలసివుంటుంది.

బహుమతి ప్రదాత
గుదిబండి వెంకటరెడ్డి

అలపర్తి రామకృష్ణ
కథ, నవలారచయిత

పొత్తూరి సుబ్బారావు
సంపాదకులు సాహితీకిరణం

కరీంనగర్ వేదికగా పార్లమెంట్ ఎన్నికల కదనరంగంలోకి కేసీఆర్ : వినోద్ కుమార్

కరీంనగర్, మార్చి 11: కరీంనగర్ వేదికగా జరగబోయే బీఆర్ఎన్ కదనభేరికి భారీగా కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 12న సాయంత్రం 4 గంటల సమయంలో ఎస్ఆర్ఆర్ మైదానం నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎన్ అధినేత కేసీఆర్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. కదనభేరి బహిరంగ సభ వేదిక నుంచి వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.

పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించాలంటే బీఆర్ఎన్‌ను గెలిపించాలి. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినట్లే.. గత పదేండ్లలో కేంద్రంపై పోరాటం చేసి తెలంగాణ హక్కులను సాధించుకున్నాం. ఇది తెలంగాణ ప్రజలకు తెలుసు. ఢిల్లీలో బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ ఉంది. మరి బీఆర్ఎస్ ఎంపీలు ఎందుకు అని కొందరు ప్రశ్నిస్తున్నారు. వారికి ధీటుగా సమాధానం కేసీఆర్ చెప్తారు. ఎందుకంటే గులాబీ జెండా ఎంపీలు పార్లమెంట్‌లో తమ గళాన్ని విప్పి ఎన్నో సాధించుకున్నారు. ఇప్పుడు మరింత అవశ్యకత ఉన్నది. తెలంగాణ స్పృహ, సోయి ఉండాల్సిన ఎంపీలు ఢిల్లీలో ఉండాల్సిన అవసరం ఉందని వినోద్ కుమార్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటింది. మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగి.. మూడు నెలలు గడుస్తున్నా.. ఇంకా పనులు మొదలు పెట్టలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా గెలిచి ఉంటే, కేసీఆర్ సీఎం అయి ఉంటే.. మేడిగడ్డలో కుంగిన పిల్లర్ల వద్ద పనులు మొదలు పెట్టి.. పూర్తి చేసేవారు. మిడ్ మానేరు, ఎల్ఎండీ నింపుకుని పంట పొలాలకు నీళ్లు ఇచ్చేవాళ్లం. తెలంగాణ గుండెతోని ఆలోచిస్తేనే తెలంగాణ సమస్యలు అర్థమవుతాయి. ప్రజలకు ఏది అత్యవసరం అనేది ఆలోచించాలి. పంట పొలాలు ఎడిపోతుంటే రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కొంతమంది రైతులు ఎండిపోతున్న పంటకు నిప్పు పెడుతున్నారని తెలిసింది. ఏడుపు వస్తున్నది. ఎందుకు ఈ తెలంగాణకు గోస. కేసీఆర్ ఉంటే అడ్డు పడైనా నీళు తీసుకోచ్చేవారని రైతులు అంటున్నారని వినోద్ కుమార్ తెలిపారు.

వంద రోజుల పరిపాలనలో సాగునీరు ఇవ్వలేకపోయింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుబంధు రైతుకు అవసరం ఉన్నప్పుడు ఇవ్వాలి. మరి రైతులకు రైతుబంధు పంపిణీలో, నీళ్ల పంపకాల్లో ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయాలపై రేపు కేసీఆర్ బహిరంగ సభలో ప్రస్తావిస్తారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి.. తెలంగాణ గొంతు వినిపించాలి. రేపటి సభకు సిరిసిల్ల, హుస్నాబాద్, మానకొండూరు, వేములవాడ, చొప్పదండి, హుజురాబాద్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను దిగ్విజయం చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

–ఆర్టీసీ ఉద్యోగులకు 22% పిఆర్సీ ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి ,మంత్రులకు పాలాభిషేకం

–ఉప్పల్ బస్సు డిపో వద్ద ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి తోటకూర వజ్రేష్ యాదవ్ పాలాభిషేకం

హైదరాబాద్ మార్చి11(ఎక్స్ ప్రెస్ న్యూ స్);టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం 22% పిఆర్సీ ప్రకటించిన సందర్భంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి రవాణా మరియు బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఉప్పల్ డిపో వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభి షేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి వారి చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు.ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గతంలో ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. ఇప్పుడు 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. దీనివల్ల ఏ ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు వార్డ్ మెంబర్లు,కౌన్సిలర్లు కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,ఓబీసీ సెల్, మైనారిటీ సెల్, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, ఎన్ ఎస్ యు ఐ, సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సీనియర్ హాకీ పోటీలకు జిల్లా క్రీడాకారులు..

నిజామాబాద్, మార్చి 11: వనపర్తి జిల్లాలో ఇటీవల నిర్వహించిన సీనియర్ ఉమెన్ హాకీ ఓపెన్ సెలక్షన్స్ లో జిల్లా నుండి 15 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, అందులో ప్రతిభ కనబరిచిన ముగ్గురు క్రీడాకారులు దార్ల ప్రీతి, మమత, శ్రీ చందనలు పూణేలో ఈనెల 13 నుండి 23 వరకు జరుగబోయే 14వ హాకీ ఇండియా సీనియర్ ఉమెన్ నేషనల్ ఛాంపియన్షిప్ లో వీరు పాల్గొంటారని నిజామాబాద్ జిల్లా హాకీ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు విశాఖ గంగారెడ్డి, సదమస్తుల రమణ లు తెలియజేశారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి మాట్లాడుతూ? రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలో రాణించినట్లు జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో ఇచ్చే సర్టిఫికెట్స్ తో ప్రభుత్వ ఉద్యోగానికి 2% రిజర్వేషన్ కి సహాయపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జాతీయస్థాయి ఎంపికైన క్రీడాకారులను ఉపాధ్యక్షులు టి విద్యాసాగర్ రెడ్డి , కోశాధికారి పింజ సురేందర్, సంఘ సభ్యులు జీవీ నరసింహారెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎండి ఆరిఫ్, ఎండి జావిద్, డి. చిన్నయ్య, రిటైర్డ్ హాకీ కోచ్ హర్షవర్ధన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.అంజు, ఈసీ మెంబర్స్ నగేష్, సంతోష్ ఠాకూర్, సీనియర్ హాకీ క్రీడాకారులు జిమ్మి రవి, సుధీర్, కత్తి శ్రీనివాస్ ,నవనీత్, రాహుల్,సాయి తేజ వీరిని అభినందించారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.